Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 129, పేజీలు - 08

ఆదివారం, జూలై 30, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9685824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA




## పొలిటికల్ చౌరస్తాలో
# షర్మిల

**- ఏ నిర్ణయమూ తీసుకోలేకపోతున్నారా.?**

- **ఏపీలో రాజకీయాలకు అయితేనే కాంగ్రెస్‌లో విలీనం**
- **తెలంగాణలో షర్మిల అవసరం లేదంటున్న కాంగ్రెస్ నేతలు**
- **సోషల్ మీడియాలో కేసీఆర్‌ను విమర్శించడమే షర్మిల పని**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సోషల్ మీడియాలో పోస్టులకే పరిమితమయ్యారు. ఇటీవల ఆమె క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లడం లేదు. సొంత పార్టీ పెట్టుకుని మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసినా రావాల్సినంత హైప్ రాకపోవడంతో ఆమె కూడా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నదానిపై స్పష్టత లేకుండా ఉన్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్వీట్లు తప్ప మరేమీ రాజకీయ కార్యకలాపాలు కనిపించడం లేదు. పాలేరులో పోటీ చేస్తానని చెబుతున్నా ఎన్నికలు దగ్గర పడుతున్నా అక్కడకు వెళ్తోంది కూడా తక్కువే. దీంతో షర్మిల పయనం ఎటు వైపనే చర్చ తెలంగాణ రాజకీయాల్లో జరుగుతోంది.

**కాంగ్రెస్‌లో విలీనానికి షర్మిల అడ్డంకులు**

కాంగ్రెస్ లో విలీనం అంటూ కొంత కాలం హడావుడి జరిగింది. కాంగ్రెస్ సీనియర్లు మాత్రం ఆమె అసలు తెలంగాణ పార్టీకి అవసరం లేదని ఏపీకి అవసరం అయితే విలీనం చేసుకోవాలని తేల్చేశారు. దీంతో ఆమె విలీనం పెండింగ్ లో

6లో

# టార్గెట్ 2024

## - త్వరలో భారత్ జోడో యాత్ర 2.0

- **గాంధీ జన్మస్థలం పోరుబందర్ నుంచి యాత్ర 2.0**
- **అగర్తలలో ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేస్తోన్న కాంగ్రెస్**
- **యూపీలో ఎక్కువ రోజులు యాత్ర సాగేలా ప్లాన్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్ జోడో యాత్ర పేరిటి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 2.0కు సిద్ధమవుతున్నారంటే అవుననే అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా రాహుల్ గాంధీ మరోసారి ప్రజల మధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో 'భారత్ జోడో యాత్ర 2.0' మొదలుకానుందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. భారత్ జోడో యాత్ర నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ చీఫ్ దిగ్విజయ్ సింగ్ రెండో విడత యాత్ర కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారని అంటున్నారు. గత వారం నుంచి పార్టీలోని పలువురు కీలక నేతలతో యాత్ర గురించి ఆయన చర్చలు జరుపుతున్నట్టు

6లో

**బీజేపీ జాతీయ ప్రధాన**
## కార్యదర్శిగా బండి
**- ఉత్తర్వులు జారీ**



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ బీజేపీ నాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అయిదు రాష్ట్రాల ఎన్నికల ముందు పార్టీ పరంగా వేగంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాలపైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఏపీకి చెందిన నేత సత్యకుమార్ కు పార్టీలో ముఖ్య బాధ్యతలు

6లో

## ఊహించని వ్యూహం
# అమలు చేస్తున్న చంద్రబాబు

- **చంద్రబాబు క్షేత్ర స్థాయి పర్యటనల వెనుక కొత్త వ్యూహం ఉందా.?**
- **ఆగస్టు ఒకటి నుంచి ప్రాజెక్టుల పరిశీలన**
- **తర్వాత పారిశ్రామి రంగంపై దృష్టి.. ఆ తర్వాత రోడ్లపై**
- **సంక్షేమం డొల్ల అని నిరూపించేలా కూడా పర్యటనలు**



**అమరావతి (ప్రశ్నన్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ట్రాక్ మార్చారు. గత మూడు రోజులుగా వరుసగా ప్రభుత్వం సాగునీటి రంగంలో విఫలమైన విధానాన్ని రాష్ట్ర ప్రజల రాత మార్చే ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టేసిన వైనాన్ని వివరించారు. ఈ విషయంలో వైఎస్ఆర్‌సీపీ ఎదురుదాడి చేయలేకపోయింది. మంత్రి అంబటి రాంబాబు ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన విషయాలతో టీడీపీ కన్నా తక్కువే ఖర్చు పెట్టామని అంగీకరించినట్లయింది. అయితే అంకెల్లో చెప్పడంతో పాటు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాజెక్టుల పరిస్థితిని చంద్రబాబు ప్రజలకు చూపించాలనుకుంటున్నారు. జరిగిన నష్టాన్ని దాని వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల్ని వివరించాలని అనుకుంటున్నరు. అందుకే ఒకటో తేదీ నుంచి ప్రాజెక్టుల టూర్ పెట్టుకున్నారు.

**ఆగస్టు ఒకటో తేదీ నుంచి సీమలో చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలన**

ఆగస్టు 1వ తేదీ నుంచి రాయలసీమలో టీడీపీ అధినేత చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన ఉంటుంది. ఆగస్టు ఒకటిన బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ సందర్శిస్తారు.

6లో

## ప్రజానాడీని పట్టలేక
# పోతున్న సర్వే సంస్థలు

**- వచ్చే ఎన్నికల్లో ఓటు ఎవరికి షాక్ ఎవరికి**

- **రాజకీయ పార్టీలకు కీలకం కానున్న ఎన్నికలు**
- **తీవ్ర ఉత్కంటలో ప్రజలు**
- **రెండు తెలుగు రాష్ట్రాలలో ఫలితాలెలా ఉండబోతున్నాయో**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ ఏడాది చివర్లో తెలంగాణలో ఎన్నికలు జరగనుండగా పక్కరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ లో ఎన్నికలు జరగనున్నాయి ఈ నేపథ్యంలో ఏ పార్టీ సత్తా చాటబోతుంది. ఏ పార్టీకి ప్రజలు షాక్ ఇవ్వబోతున్నారనే అనే ఆదుర్ధాతో ప్రజలు ఉత్కంటకు గురవుచున్నారు.

6లో

## ప్రజల ప్రాణాలు వారికి
# పూచిక పుల్లలతో సమానం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం చంద్రశేఖర్‌రావుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శనివారం మరోసారి ఘాటు విమర్శలు చేశారు. కేసీఆర్‌కు రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలు రక్షించడంలో లేదన్నారు. శనివారం మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గానికి వందలమంది కార్యకర్తలతో రేవంత్‌రెడ్డి పాదయాత్రగా బయలుదేరారు. ఈ క్రమంలోనే ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులను ఆయన పరిశీలించారు.



6లో

# వరదలు, వర్షాభావ పరిస్థితులపై సీఎస్ సమీక్ష

**- అధికారులకు కీలక ఆదేశాలు**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వరదలను ఎదుర్కొనేందుకు జిల్లాల వారీగా అధికార యంత్రాంగం కష్టపడి పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ఆరు జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు వీలుగా కంటిన్జెన్సీ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వరద, కరువు పరిస్థితులపై వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్న జిల్లాల్లో కంటిన్జెన్సీ ప్రణాళిక అమలుకు సంసిద్ధంగా ఉండాలని, అదే విధంగా అధిక వర్షాల కారణంగా వరి నారుమడులు దెబ్బతిన్న రైతులకు స్వల్ప కాలంలో దిగుబడినిచ్చే విత్తనాలు సరఫరాకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.



6లో

## వరదలపై
# కేసీఆర్ సమీక్ష

**- మంత్రులకు కీలక ఆదేశాలు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అల్పపీడనం బలహీనపడటంతో తెలంగాణలో గత రెండు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ వరుసగా మూడోరోజు రాష్ట్రంలో వరదలు, సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు. గత వారం కురిసిన భారీ వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. దాంతో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలపై శనివారం

6లో



## కేసీఆర్ పథకాలపై
# కేజ్రీవాల్ ప్రశంసల జల్లు

- **సాగు నీటి ప్రాజెక్టులు, కంటివెలుగును కొనియాడిన కేజ్రీ**
- **అలాంటి పథకాలను మిగతావాళ్లూ అమలు చేయాలని పిలుపు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తోన్న పథకాలు, అభివృద్ధి చేస్తున్న ప్రాజెక్టులపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రశంసల జల్లు కురిపించారు. జీ మీడియా నిర్వహించిన నేషనల్ అచీవర్స్ అవార్డ్స్-2023 కార్యక్రమంలో పాల్గొన్న అరవింద్ కేజ్రీవాల్, కేసీఆర్

6లో

# ఎన్నాళ్లో వేచిన ఉదయం

- **ఫలించిన కేటీఆర్ పోరాటం**
- **కంటోన్మెంట్ ప్రాంతం త్వరలోనే జీహెచ్ఎంసీలో విలీనం**
- **లోక్ సభలో ఈ విషయంపై కేంద్ర మంత్రి కీలక ప్రకటన**
- **కంటోన్మెంట్ ప్రాంత ప్రజలతో పాటు బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆనందం**

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నుంచి శుభవార్త వినిపించింది. ఏళ్లుగా నగరంలో అంతర్భాగమై ఉన్నా హైదరాబాద్ పరిధిలోకి రాకుండా రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర సర్కారు ఎట్టకేలకు సుముఖత వ్యక్తం చేసింది. సికింద్రాబాద్




6లో

# మేడారం గ్రామములో పర్యటించిన ఎమ్మెల్యే సీతక్క

**- జంపన్న వాగు ఉధృతంగా ప్రవహించడం తో నీట మునిగిన మేడారం గ్రామం**

**- బాధిత కుటుంబాలను రాష్ట ప్రభుత్వం ఆదుకోవాలి**

**- ముంపుకు గురైన బాధిత కుటుంబాలను పరామర్శించి వారిని దైర్యం గా ఉండాలని సూచించిన సీతక్క**

**- భారీ వర్షాల మూలాన సర్వం కోల్పోయిన గ్రామస్థులు వ్యాపారస్తులు**

**- జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రి పాఠి పారిశుధ్య పనులు చేపట్టి బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలి ఎమ్మెల్యే సీతక్క**





తాడ్వాయి (ప్రశ్న న్యూస్ ) తాడ్వాయి మండలం లోని మేడారం గ్రామములో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూగత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ములుగు నియోజక వర్గం లో ప్రణ నష్టం తో పాటు అస్తి నష్టం వాటిల్లింది అనేక గ్రామాలు వరుదల్లో చిక్కుకొని తినడానికి తిండి లేక తాగటానికి మంచినీళ్ళు లేక అలమటిస్తున్న పరిస్థితి ఉందని వరుద ల వధృతి వలన ఇంట్లో ఉన్న వస్తువులు, కార్లు,ట్రాక్టర్లు వంట సామాగ్రి,వ్యాపారస్తుల దుకాణాలు వరుదల్లో కొట్టుకుపోయి సర్వసం కోల్పోయారు కొందాయి. బురగు పేట లాంటి గ్రామాల్లో ప్రాణ నష్టం వాటిల్లింది రాష్ట ప్రభుత్వం ముంపుకు గురైన బాధిత కుటుంబాలను ఆదుకోవాలి వారికి నష్ట పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని సీతక్క అన్నారు.జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి ఫోన్ చేసి ముంపుకు గురైన గ్రామములలో పారిశుధ్య పనులు చేపట్టి బాధిత కుటుంబాలకు భోజన సౌకర్యం కల్పించాలని పునరావాస కేంద్రాలకు తరలించి అధికారులను అప్రమత్తం చేయాలని ప్రజలకు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయాలని గ్రామాల్లో అధికారులు పర్యటించి నష్ట నివారణ చర్యలు అదే విధంగా వరుదల్లో కొట్టుకుపోయి మరణించిన కుటుంబాలకు ఒక్కరికీ 5 లక్షల చొప్పున నష్ట పరిహారం తో పాటు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్మండల ఇంఛార్జి జాలపూ అనంత రెడ్డి, మండల అధ్యక్షులు బోళ్ల దేవేందర్పిరిల వెంకన్న,సర్పంచ్ ఇర్ప సునీల్,జిల్లా నాయకులు అర్రెమ్ లచ్చు పటేల్ మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు పొలబోయిన సృజన,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణి,తో పాటు తదితరులు ఉన్నారు.

## హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక మొహర్రం

**- నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించిన కాంగ్రెస్ రాష్ట నాయకులు రఘునాథ్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండగలలో ముఖ్యమైనది మొహర్రం కూడా ఒకటి, మొహర్రం మాసం ఆరంభం రోజున ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా నిజాంపాలిత ప్రాంతంలో మొహరం పండుగను ముస్లింలే కాక అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవడం వందలాది ఏళ్లుగా సాగుతోందన్నారు. ఎలాంటి మత విభేదాలు లేకుండా అందరు ఐక్యమత్యంతో జరుపుకుంటారని అన్నారు. ఎల్లమ్మ బండ,హాఫీజ్ పేట్ డివిజన్ లలో పలు మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యావంశీ ప్రలిత్, హమీద్, ఇమ్రాన్, రసూల్, షేక్ అబ్దుల్ రహీమ్, చాన్, ఇంరోజ్, మహేష్ ముస్రాఫ్, కుమార్ సాగర్, పళ్ళికొండ రాజు, ఉదయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గోధారమ్మ శాంతించాలని చీరె,సారెతో పూజలు

# కందుల సంధ్యారాణి



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, చెరువులు పొంగి పొర్లి గోదావరి ఉగ్రరూపం దాల్చింది అన్నారు బి.ఆర్.ఎస్ నాయకులు కందుల సంధ్యారాణి.గోధావరి ఉధృతి పెరగడంతో లోతట్టు పరివాహక ప్రాంతాలన్నీ నీట మునిగాయనీపోయిన ఏడాది కుర్షిన వర్షాలకీ రామగుండం ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలైన సప్తగిరి కాలని,గంగానగర్,లింగాపూర్,విలేజ్ రామగుండం ప్రాంతాలు నీట మునిగి భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఈ సారి అలాంటి పరిస్థితి రాకూడదని గోధారమ్మకి మొక్కుకోని అమ్మవారికి చీరె,సారె పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించారు.ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూరామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలకి ఎలాంటి నష్టం కలుగకుండా అంతా సుఖశాంతులతో విలసిల్లే విధంగా గోధారమ్మ శాంతించాలని గతంలో బీడు భూములు నెర్రబారిన నేలలతో ఉన్న తెలంగాణని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి పాడిపంటలతో సస్యశామలం చేసీ రైతు బాంధవుడుగా నిలిచారనీ గోధావరి ప్రాంతానికి విచ్చేసిన ప్రతీసారి కేసీఆర్ గోధారమ్మకి మొక్కులు చెల్లించుకుంటారని గుర్తుచేస్తూ వారి స్ఫూర్తితోనే నేడు గోధారమ్మ శాంతించినందుకుగాను అమ్మవారికి హారితి ఇచ్చి చీరె,సారెతో మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా ఏసు లత,క్రిష్ణవేణి, పుష్ప, చైతన్య,చంద్రకల, సౌందర్య, లక్ష్మీ, భాగ్యలక్ష్మి, రాజమ్మ, పద్మ, సుమలత, కనుక లక్ష్మీ, స్వప్న, తిరుపతి, రమేష్, అంజి, సునీల్, అజయ్, హరీ, కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

## వర్షానికి ఇండ్లు కూలిపోయిన వారిని పరామర్శించిన

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే**



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) కాల్వశ్రీరాంపూర్ మండలం, మల్యాల గ్రామానికి చెందిన మమ్మిడి కొమురయ్య అనే రైతు ఎడ్లు గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి భారీ వరద ఉధృక్తికి వరదలో కొట్టుకుపోవడం జరిగింది. రైతు మమ్మిడి కొమురయ్య ని ఓదెల మండలంలో కొమిరె గ్రామంలో వర్షానికి ఇండ్లు కూలిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ మనోధైర్యని అందించి, ఆర్థిక సహాయం చేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమం లో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్,ఓదెల మండల పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గురు గోవింద్ సింగ్ నగర్ లో పర్యటించిన జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మమత

**-స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



కూకట్పల్లి (ప్రశ్న న్యూస్) 124 డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ కాలనీ, గురు గోవింద్ సింగ్ కాలనీలో వరద నీరు రోడ్లమీద పొంగి ప్రవహిస్తుండడంతో నిన్నటి నుండి కొనసాగుతున్న సహాయక చర్యలలో భాగంగా కూకట్పల్లి జోన్ జోనల్ కమిషనర్ వి.మమత, స్థానిక కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎస్ఐ శ్రీకాంత్, మాన్ సూన్ సిబ్బందితో కలిసి వరద ముంపు ప్రాంతాలలో పర్యటించి, ఇంటింటికి వెళ్లి పరిస్థితులను మరియు సహాయక పనులను పరిశీలించారు. జోనల్ కమిషనర్ మమత కాలనీ వాసులతో స్వయంగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. కాలనీ ప్రజలు మాట్లాడుతూ నిన్నటి కన్నా ఈరోజు పరిస్థితి ఎంతో మెరుగ్గా ఉందని, నిన్న చాలా ఇళ్లలో ఉన్న వరద నీరు ఈరోజు క్లియర్ అయ్యిందని, విపత్తు సమయంలో వెంటనే సహాయ చర్యలు అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ కు, జిహెచ్ఎంసి సిబ్బందికి మరియు పోలీస్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, సంగమేష్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, మారుతి, రాజు, పద్మయ్య, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన అదుర్స్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు వాణి రమణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది .రంగ పూజ, వినాయక కౌతం, పుష్పాంజలి, మూషిక వాహన, అదిగో అల్లదిగో, పలుకే బంగారమాయెనా , దశావతారం, కామాక్షి స్తుతి, తారంగం మొదలైన అంశాలను కళాకారులు ఆశ్రిత, మనస్విని, అక్షర, అనఘా, మహాలక్ష్మి, శ్రీయ , పూజిత, మేధా, సిరి, నిష్క, అవంతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## సబ్బితం వాటర్ ఫాల్స్ ని సందర్శించిన సీపీ

## సబ్బితం వాటర్ ఫాల్స్ సందర్శన నిషేధం

**ఆహ్లాదం కోసం వచ్చి ప్రమాదాల బారిన పడవద్దు : రామగుండం సిపి రెమా రాజేశ్వరి**



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సబ్బితం వాటర్ ఫాల్స్ ని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి., డిఐజి. సందర్శించి, ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి చనిపోయిన మానుపాటి వెంకటేష్ ప్రమాదం గల కారణాలు అదికారులను అడిగి తెలుసుకొన్నారు. వెంకటేష్ బాడీ బయటకు తీయడానికి సహకరించిన మాదాసు శ్రీనివాస్, ఆకుల గట్టయ్య లను సీపీ అభినందించారు. వారిని సత్కారించి అభినందించాలని అధికారులను ఆదేశించారు. సీపీ ఆ ప్రాంత స్థానికులతో మాట్లాడారు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం ఉధృతంగా ఉందని, ప్రజలను సందర్శనకు అనుమతి ఇవ్వడం లేదని ఆహ్లాదం కోసం వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని సూచించారు. సీపీ వెంట పెద్దపెల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపిఎస్., పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాసరావు, పెద్దపల్లి సీఐ అనిల్ కుమార్, మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బసంత్ నగర్ ఎస్సై వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్ట్ లో అంతర్జాతీయ పులుల దినోత్సవము



శ్రీశైలం(ప్రశ్న న్యూస్) డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, ఆత్మకూరు వారి ఉత్తర్వుల మేరకు శ్రీశైలం రేంజి సున్నిపెంట నందు "అంతర్జాతీయ పులుల దినోత్సవవంనం'' జరుపుకోవడమైనది. ముందుగా మొక్కలు నాటే కార్యక్రమము స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సు లో చేపట్టిన తరువాత అంతర్జాతీయ పులుల దినోత్సవ ర్యాలీని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్, నుండి అటవీ శాఖ సిబ్బంది, స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సు, ఎస్టీ స్కూల్ కలసి సున్నిపెంట బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడము జరిగింది. విద్యార్థులకు పులుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు అడవులను కాపాడుట మన అందరి భాధ్యత అని ఇతర ప్రజలకు తెలుపుతూ అందులోని వన్య ప్రాణులను కాపాడవలనని ఇందుమూలంగా వారికీ తెలియజేయడమైనది. చిత్ర లేఖనం నిర్వహించిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా పి. ధనరాజ్ అసిస్టెంట్ కన్సర్వేటర్ అఫ్ ఫారెస్ట్స్ బయోడైవర్సిటీ, వి. నరసింహులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, శ్రీశైలం, కె. మదన్ కుమార్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, బి. ఓబులేసు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, శంకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ పి. సలాం అల్లా, ఎస్. భీంనాయక్. ఆర్. బాలాజీ , జె.ఎమ్.ఆర్ రాగూర్, శ్రీశైలం రేంజ్ స్టాఫ్ సిబ్బంది ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో పాల్గొన్న టీపిసిసి రాష్ట ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )నర్సాపూర్ నియోజకవర్గంలో మొహరం పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి.ఈ సందర్భంగా అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ హిందూ ముస్లింలు సోదరభావంతో ఉంటే ప్రపంచమంతా శాంతియుతంగా ఉంటుందన్నారు. ముస్లింల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు.నర్సాపూర్ పట్టణంలో మొహరం పండుగా సందర్భంగా పలు దర్గాలను సందర్శించడం జరిగింది. త్యాగ గుణాన్ని గౌరవించేందుకు.. వీరత్వం నుండి స్ఫూర్తి పొందేందుకు... జరుపుకునే ఈ పండుగ మానవాళిలో ఐక్యతను నింపాలని కోరుకుంటూ. ముస్లిం సోదర, సోదరీమణులకు మొహర్రం పర్వదిన శుభాకాంక్షలు తెల్పినారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేశ్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ భాయ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డి ఆంజనేయులు గౌడ్ హత్నూరా మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ మైనారిటీ నాయకులు హకీమ్ నర్సాపూర్ మండల్ మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మాత్ భాయ్ బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ మండల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉదయ్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్ రషీద్ భాయ్ జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్ మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ రవి శంకర్ రాధా కిషన్ గౌడ్ లింగామయ్య నర్సింగ్ రావు మల్లేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను పరామర్శించిన సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఇటీవల పాత కొత్తగూడెంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్సీ టీపీసీసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు అక్కడున్నటువంటి సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నాయకులు, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. కాగా భద్రాచలం పర్యటనకు వచ్చిన మల్లు భట్టి విక్రమార్క ను పాత కొత్తగూడెం నిర్వాసితుల క్యాంపుకు తీసుకు వెళ్లి వారి సమస్యలను తెలియచేసారు. అక్కడున్న దళితులు మల్లు భట్టితో మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ హయాంలో దళితులకి ఇందిరమ్మ ఇల్లులు కేటాయించారని, నేడు అవి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. గత సంవత్సరం ఇదే వర్షాకాలంలో అనేక ఇళ్లు కూలిపోయాయని, ఆర్థికంగా నష్టపోయిన దళితులు అయిన తమకు స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి వనమా వెంకటేశ్వరరావు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సర కాలం గడుస్తున్న నేటికీ అవి తమకు దక్కలేదన్నారు. వారికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మరియు టీపీసీసీ సభ్యులు జె బి శౌరి, వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం పట్టణ నాయకులు మహమ్మద్ గౌస్, పెగడ బిక్షపతి, ఉస్మాన్, సాయి, ఏలూరి రాందాస్, కాపా సీను, హెచ్ మధు, బట్టు మురళి, ముఖ్యగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అర్ధాంతరంగా ముగుస్తున్న ఆశల సౌధాలు

దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువుతోన్న దాదాపు 8 వేల మంది ఐఐటీ విద్యార్థులు గత ఐదేళ్లలో డ్రాప్‌ఔట్లుగా ఉన్నట్లు కేంద్ర మంత్రి సుభాస్ సర్కార్ రాజ్యసభలో వెల్లడించారు. ఐఐటీల్లో సీటు సంపాదించేందుకు ఏటా లక్షల్లో విద్యార్థులు కఠోరంగా చదివి పోటీపడుతుంటారు. సాధారణంగా లక్షలు, కోట్లలో జీతాలు ఉండే ఉద్యోగాలంటే అందరికీ సాఫ్ట్ వేర్ రంగమే గుర్తొస్తుంది. అయితే ఆ ఉద్యోగాలు చేయాలంటే ఐఐటీ , ఐఐఎమ్ ఎన్ఐటీ వంటి గొప్ప చదువులు పూర్తి చేసి ఉండాలని అంతా అనుకుంటారు. కానీ ఇవేవి లేకుండానే ప్రముఖ ఆన్‌లైన్ కంపెనీ అమెజాన్‌లో ఓ వ్యక్తి కోటి రూపాయలకు పైగా వేతనంతో ఉద్యోగం సంపాదించాడు.అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)లో అనురాగ్ మకాడే అనే విద్యార్థి బీటెక్ చదువుతున్నాడు. ప్రతి ఏడాది ఐఐటీ పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు భారీ ప్యాకేజీలతో ప్లేస్‌మెంట్స్ పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఇదే విద్యాసంస్థకు చెందిన అనేక మంది విద్యార్థులకు ఈ ఏడాది కూడా మంచి ప్లేస్‌మెంట్‌లు లభించాయి.కఠినమైన ఎంపిక ప్రక్రియను దాటుకొని ఎన్నో ఆశలతో సీటు పొందుతారు. ఐతే వీటిల్లో ప్రవేశం పొందిన కొందరు విద్యార్థులు మాత్రం మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఇలా 2019 నుంచి 2023 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా దాదాపు 8 వేల మందికిపైగా ఐఐటీ విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేసినట్లు కేంద్రమంత్రి సుభాస్ సర్కార్ రాజ్యసభలో వెల్లడించారు.బీజేపీ రాజ్యసభ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ అడిగిన ప్రశ్నకు ఈ మేరకు విద్యాశాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ కోర్సుల్లో అత్యధిక సంఖ్యలో డ్రాపవుట్‌లు ఉన్నారని ఆయన చెప్పారు. అలాగే 2018 నుంచి 39 మంది ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు తీసుకున్నట్లు తెలిపారు. వీరిలో ఎయిమ్స్ క్యాంపస్‌లలో ఏడు మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. 2018 నుంచి ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థుల్లో 98 మంది ఆత్మహత్య చేసుకొని చనిపోయారు.సెంట్రల్ యూనివర్సిటీ అత్యధిక సంఖ్య (17,454)ల్లో డ్రాపౌట్స్ ఉన్నట్లు మంత్రి తెలిపారు. తర్వాత ఐఐటీలు, ఆ తర్వాత ఎన్ఐటీల్లో డ్రాపౌట్‌లు అధికంగా ఉన్నట్లు తెలిపారు. ఐఐటీల్లో 8,139 మంది, ఎన్ఐటీల్లో 5,623 మంది, ఐఐఎస్ఈఆర్‌ల్లో 1,046 మంది, ఐఐఎంల్లో 858 మంది, ట్రిపుల్ ఐటీల్లో 803 మంది చదువును మధ్యలో ఆపేశారని తెలిపారు. ఒక విద్యార్థికి ఒక సబ్జెక్ట్‌లో రాణించాలంటే సహజమైన దృక్పథం మరియు ఆప్టిట్యూడ్ అవసరం, కానీ ఎవరైనా ఒక సబ్జెక్టును ఎంచుకోవలసి వచ్చినప్పుడు, వారు రాణించలేరు మరియు అది ఈ రకమైన తీవ్రమైన నిర్ణయాలకు లేదా డ్రాప్ అవుట్‌లకు దారి తీస్తుంది"
అని ఆమె జోడించింది. క్యాంపస్‌లో సమగ్ర మానసిక ఆరోగ్య అధ్యయనం కోసం ఐఐటీ-మద్రాస్ విద్యార్థుల పోరాటం ఇంకా కొనసాగుతోంది. ఐఐటీ-మద్రాస్‌లోని స్వతంత్ర విద్యార్థి సంఘం చింతాబార్ బుధవారం ఒక ప్రకటనలో అడ్మినిస్ట్రేషన్ ఒక కమిటీని ఏర్పాటు చేసి 2019 తీర్మానం ప్రకారం అధ్యయనం ప్రారంభించాలని డిమాండ్ చేసింది.వేధింపులు, వివక్షత మొదలైన కేసులను చేర్చడానికి డిపార్ట్‌మెంట్‌లలో ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాల పరిధిని బలోపేతం చేయాలనే డిమాండ్‌లను మేము మరింత పునరుద్ఘాటిస్తున్నాము మరియు క్యాంపస్‌లో జరుగుతున్న మరణాలకు సంబంధించిన సమాచారాన్ని దర్యాప్తు చేయడానికి మరియు వ్యాప్తి చేయడానికి అనుసరించాల్సిన ప్రామాణిక కార్యాచరణ విధానాలను రూపొందించాల్సి ఉంటుంది.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం.. పేలవమైన చదువులు, ఒత్తిడి, వ్యక్తిగత, వైద్యపరమైన కారణాల వల్ల వారంతా చదువు మధ్యలోనే మానేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఐఐటీలు.. విద్యార్థులకు చక్కటి అధ్యయన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి.

కేవలం అధ్యాపకులే కాకుండా సీనియర్లు, పూర్వ విద్యార్థులు కూడా ఫ్రెషర్స్‌కు సహకరిస్తున్నారు. వీటిని అందిపుచ్చుకోవాలి. నాలుగైదేళ్ల వ్యవధిలో తమను తాము సమాజ, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మలుచుకోవాలి. ఐఐటీల్లో సీట్లు రాని విద్యార్థులు ఆ నిరుత్సాహాన్ని వీలైనంత త్వరగా విడనాడాలి. ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉంటుంది. కానీ ఐఐటీల్లో సీట్ల పరిమితి కారణంగా అందరికీ సీటు సాధ్యం కాదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. కష్టపడి చదివి అద్భుత విజయాలు సొంతం చేసుకోవాలి!!

# రంజాన్ ఉపవాసం విరమించిన తర్వాత ఏయే ఆహార పదార్థాలు తీసుకుంటారో తెలుసా?

**- పవిత్రమైన రంజాన్ ఉపవాసం దీక్షలో భాగంగా ముస్లింలు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. వాళ్ళు తయారుచేసుకునే విధానం కూడా ప్రత్యేకంగా ఉంటుంది.**



రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్ష చేస్తారు. కనీసం లాలాజలం కూడా మింగరు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. కరుణ, కృతజ్ఞత, మతపరమైన అంకిత భావానికి ప్రతీకగా ఉపవాసం చేస్తారు. సూర్యోదయానికి ముందు సహర్, సూర్యుడు అస్తమించిన తర్వాత ఇఫ్తార్ విందు మాత్రమే తీసుకుంటారు. ఈ రంజాన్ ఉపవాస దీక్షలో ముస్లింలు తీసుకునే ఆహారం మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. వాళ్ళు తీసుకునే ఆహారాలు ప్రాంతం, దేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి.రంజాన్ మాసం ఎలా గడుపుతారు లూనార్ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 9వ నెల రంజాన్ మాసం. కఠిన నిబంధనలతో ఉపవాసం చేస్తూ దాతృత్వ కార్యక్రమాలు చేస్తూ, నిత్యం ప్రార్థనలతో గడుపుతారు. ఉపవాసాన్ని విరమించుకునేతప్పుడు చాలా మంది ముస్లింలు హలాల్ అయిన ఆహారాన్ని మాత్రమే ఎంచుకుంటారు. ఇస్లామిక్ చట్టం ప్రకారం దీన్ని అనుసరిస్తారు. హలాల్ చేయని ఆహారం ముట్టుకుంటే అది క్షమించరాని నేరంగా పరిగణిస్తారు. పంది మాంసం, పంది కొవ్వు, ఆల్కహాల్ లేని ఆహారాలు తీసుకోవాలి. ఇస్లామిక్ చట్టానికి అనుగుణంగా ఉండే విధంగా ప్రాసెస్ చేసిన వాటినే తింటారు.

### హరామ్

హరామ్ అంటే ముస్లింలు నిషేధించిన ఆహారాలను సూచిస్తుంది. పంది కొవ్వు, ఆల్కహాల్, సరైన ఇస్లామిక్ వధ లేకుండా మరణించిన జంతువు మాంసం, రక్తం అసలు తీసుకోకూడదు. హరామ్ పదార్థం కలిసి ఉన్న ఆహారం కూడా నిషేధిత జాబితాలోకే వస్తుంది.

### సహర్

సూర్యోదయానికి ముందు చేసే భోజనాన్ని సహర్ లేదా సెహ్రీ అని కూడా పిలుస్తారు. ప్రతిరోజు తెల్లవారు జామున 3 గంటలకు నిద్రలేచి ఆహారం సిద్ధం చేసుకుని తింటారు. ఈ సమయంలో చాలా మంది భోజనాన్ని మితంగా తీసుకుంటారు.

### ఇఫ్తార్

ముస్లింలందరూ రంజాన్ ఆచారంలో భాగంగా సహర్ తిన్నా తినకపోయినా ప్రతి ఒక్కరూ ఇఫ్తార్ తప్పకుండా తింటారు. సూర్యుడు అస్తమించిన తర్వాత ఉపవాసం విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. కొన్ని ఖర్జూరాలు తీసుకుని ముందుగా ఉపవాసం విరమిస్తారు. రంజాన్ మాసంలో ముఖ్యంగా తొమ్మిది సంప్రదాయ ఆహారాలను వాళ్ళు తీసుకుంటారు. అవేంటంటే..

**కబాబ్:** కబాబ్ తయారు చేయడానికి ఉపయోగించే హలాల్ మాంసాలు ఉంటాయి. చికెన్, మటన్, గొడ్డు మాంసం తీసుకుంటారు.

**సలాడ్:** చాలా మంది రంజాన్ లో తీసుకునే భోజనం తేలికగా ఉండాలని ఎంచుకుంటారు. అటువంటి వారికి ఈ సలాడ్ మంచి ఎంపిక.

**పకోడీ:** ఉల్లిపాయలు, వంకాయలు, మిరపకాయలు వంటి కూరగాయాలతో వీడిని తయారు చేసుకుంటారు. రంజాన్ టైమ్ లో తినేందుకు ఇది ఉత్తమ శాఖాహార ఎంపిక.

**ఖీర్:** ముస్లింలకు ఎంతో ఇష్టమైన స్వీట్ ఖీర్. వీళ్ళు చేసిన ఖీర్ రుచి మరెవరు చేసినా రాదు. జీడిపప్పు, బాదం, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ తో దీన్ని తయారు చేసుకుంటారు.

**కునాఫే:** సేమ్యా, వివిధ రకాల పండ్లుతో దీన్ని తయారు చేస్తారు. ఒక్కో ప్రాంతాన్ని బట్టి వంటకాలు చేసే విధానం వాటి పేర్లు మారుతూ ఉంటాయి.

**హలీమ్:** అందరూ రంజాన్ మాసంలో ఎదురుచూసేది హలీమ్ కోసమే. బాగా మెత్తగా పేస్ట్ లాగా ఉడికించిన మాంసంలో డ్రై ఫ్రూట్స్, మసాలాలు జోడించి సర్వ్ చేస్తారు.

**కిబ్బే:** గోధుమ లేదా మైదా పిండిలో ఉడికించని పచ్చి మాంసం పెట్టి బాల్స్ లాగా బాగా డీప్ ఫ్రై చేస్తారు.

**చాట్ ఫ్రూట్ సలాడ్:** రంజాన్ మాసంలో అందరూ తప్పనిసరిగా తీసుకునే మరో ముఖ్యమైన పదార్థం ఫ్రూట్ సలాడ్. అన్ని రకాల పండ్లు ముక్కలుగా కోసి వాటిలో చాట్ మసాలా కలుపుకుని ఆరగిస్తారు.

**బక్లావా:** ఈ స్వీట్ డెజర్ట్ లేకుండా రంజాన్ ఆచారం పూర్తి కాదు. వేరుశెనగ, తేనె, సుగంధ ద్రవ్యాలు, పిండి ఉపయోగించి దీన్ని తయారుచేస్తారు.

**గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇక్కడ యథావిధిగా అందించాం. ఇది వైద్య నిపుణుల సూచనలకు ప్రత్యామ్నాయం కాదు. తప్పకుండా వైద్యుడు లేదా ఆహార నిపుణుల సలహా తీసుకున్న తర్వాతే ఈ ఆహారాన్ని మీ డైట్‌లో చేర్చుకోవాలి. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసమే.

# మధుమేహం వల్ల వచ్చే అంధత్వాన్ని అడ్డుకోవచ్చు, ఇవిగో ఆయుర్వేద చిట్కాలు

**- డయాబెటిస్ చాలా ప్రమాదమైనది. సరైన చికిత్స లేకపోతే ప్రాణాలు పోయేలా చేయగలదు**



మధుమేహం కళ్ళతో సహా శరీరంలోని ఇతర అవయవాలను ప్రభావితం చేస్తుంది. అవి పూర్తిగా దెబ్బతినేలా చేస్తుంది. దీన్ని డయాబెటిక్ రెటినోపతి అని కూడా పిలుస్తారు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో లేనప్పుడు కళ్ళను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. రెటీనా వెనుక భాగంలోని రక్త నాళాలు దెబ్బతినడం వల్ల ఈ సమస్య వస్తుంది. డయాబెటిక్ రెటినోపతిలో తేలికపాటి దృష్టి సమస్యలు వస్తాయి. ప్రారంభంలో ఎటువంటి లక్షణాలు కనిపించవు కానీ గుర్తించకపోతే మాత్రం శాశ్వత అంధత్వానికి దారితీస్తుంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం డయాబెటిస్ ఉన్నవారిని ప్రభావితం చేసే కంటి వ్యాధులు మాక్యులర్ ఎడెమా, కంటిశుక్లం, గ్లకోమా. ఇవన్నీ కంటి చూపు పూర్తిగా పోయేలా చేస్తాయి. ముందస్తుగా గుర్తించి చికిత్స చేసుకుంటే కంటి చూపును రక్షించుకోవచ్చు.

### డయాబెటిక్ రెటినోపతి దశలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2.2 బిలియన్ల మంది ప్రజలు దృష్టి లోపంతో బాధపడుతున్నారు. వారిలో 3 మిలియన్ల మందికి డయాబెటిక్ రెటినోపతి ఉంది.

**ప్రారంభదశ:** నాన్-ప్రొలిఫెరేటివ్ అని కూడా పిలుస్తారు. రెటీనాలోని రక్తనాళాల గోడలు బలహీనపడతాయి. రక్తం, ఇతర ద్రవాలు లీక్ అవడం వల్ల దృష్టి సమస్యలకు కారణంఅవుతుంది.

**అడ్వాన్స్ స్టేజ్:** ఇది రేటినాలో కొత్త రక్తనాళాలు పెరిగేలా చేస్తుంది. పెళుసుగా మారుతుంది. రక్తస్రావం అవుతుంది. కంట్లో బ్లాక్ స్పాట్ లు వస్తాయి. రక్తస్రావం ఎక్కువ అయితే కంటి చూపు శాశ్వతంగా పోతుంది.

### సంకేతాలు, లక్షణాలు

డయాబెటిక్ రెటినోపతి ప్రారంభదశలో ఎటువంటి లక్షణాలు గుర్తించలేరు. కానీ అడ్వాన్స్ స్టేజ్ లో కనిపించే వివిధ లక్షణాలు.. మసక మసకగా కనిపించడం కంటిలో డార్క్ స్పాట్స్ రంగులు గుర్తించలేకపోవడం దగ్గరగా ఉన్నవి కూడా కనిపించకపోవడం కళ్ళలో నొప్పి చదవడంలో ఇబ్బంది

**ఆయుర్వేదం ద్వారా చికిత్స :** ఆయుర్వేదం ప్రకారం దీన్ని ప్రమేహ అని కూడా పిలుస్తారు. డయాబెటిక్ రెటినోపతి వివిధ దశలలో కంటికి సంబంధించి మూడు దోషాలను కలిగి ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటికి ప్రధాన కారకాలు మానసిక ఒత్తిడి, ఆహారం. ఈ సమస్యని అధిగమించేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం తీసుకోవడం ఉత్తమ మార్గాలని నిపుణులు అంటున్నారు. ఆయుర్వేద మందులు డయాబెటిక్ రెటినోపతి నిరోధించగలవు.

**ఉసిరి:** ఉసిరి మధుమేహులకు అద్భుతమైనది. రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటిక్ డైట్ విషయానికి వస్తే ఆహారంలో ఉసిరి రసం, ఉసిరికాయ మురబ్బా, పొడి, పచ్చడిగా తీసుకోవచ్చు.

**గిలోయ్:** మామిడి, వేప వంటి పెద్ద చెట్ల మీదకి గిలోయ్ తీగ మొక్క పాకుతుంది. ఇది చేదు రుచిని కలిగి ఉంటుంది. కఫ, పిత్త దోషాలను సమతుల్యం చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్, యాంటీ పైరేటిక్ లక్షణాలు కలిగి ఉన్నాయి.

**త్రిఫల చూర్ణం:** మూడు ఫలాల తో చేసే త్రిఫల చూర్ణం మధుమేహులకు చాలా మేలు చేస్తుంది. గోరు వెచ్చని నీటిలో కలుపుకుని తాగొచ్చు.

**జీవనశైలిలో మార్పు:** ప్రాణాయమ పద్ధతులు అనుసరించాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. కంటి చూపుని మెరుగుపరచడానికి యోగా చక్కగా పని చేస్తుంది. ఇందులో భాగంగా మంట, చంద్రుడు, సూర్యుని కాంతి చూడటం వంటివి చేయాలి.

**గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు ఎటువంటి బాధ్యత వహించవని గమనించగలరు.

# నిద్రలేమి సమస్య మిమ్మల్ని చికాకు పెడుతోందా..

నిద్ర ఆరోగ్యానికి చాలా అవసరం. కంటినిండా నిద్రపోతే మనసు, శరీరం హాయిగా ఉంటాయి. అయితే ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలు, వాటి మూలంగా పెరిగే ఒత్తిడి మనిషిని మానసిక ఆందోళనకు గురిచేస్తాయి. ఇలాంటి సమస్యలను కొందరు భరించగలిగినా కొంతమంది మాత్రం తీవ్ర వ్యాకులతకు గురవుతారు. దాంతో వారికి సరిగ్గా నిద్రపట్టదు. నిద్ర సరిగా లేకపోవడంతో అనారోగ్య సమస్యలు దాపురిస్తాయి. అయితే కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటించడం ద్వారా నిద్రలేమి సమస్య నుంచి బయటపడవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. మరి ఆ చిట్కాలేంటో **తెలుసుకుందామా..? కంటినిండా నిద్ర కోసం..**

అశ్వగంధ: అశ్వగంధ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా దీనివల్ల అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అశ్వగంధ సహజంగా ట్రై ఎథిలిన్ గ్లైకాల్‌ను కలిగి ఉంటుంది. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపర్చడంలో తోడ్పడుతుంది.

మంచి నిద్ర కోసం మీరు పడుకోవడానికి 30 నిమిషాలు ముందు అశ్వగంధను తీసుకోవచ్చు. బాదాం: బాదాంలో ఫైబర్, మంచి కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. బాదాంలో మెగ్నీషియం ఉంటుంది. నిద్ర సహాయక కారకం అయిన మెలటోనిన్ నియంత్రణకు మెగ్నీషియం అవసరం. మెగ్నీషియం మీ కండరాలను కూడా సడలింపజేస్తుంది. ఫలితంగా నిద్ర బాగా పడుతుంది. జాజికాయ పాలు: ఒక గ్లాసు పాలలో చిటికెడు జాజికాయ కలిపి తీసుకోవడంవల్ల నిద్ర మెరుగుపడుతుంది. పాలలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది శరీరంలో సెరటోనిన్, మెలటోనిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది.

# బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేసిన బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్న న్యూస్)మీర్ పేట్ హెచ్ బి కాలనీ నవోదయ నగర్ కి చెందినా అంబేద్కర్ సంఘం నాయకుడు తక్కెళ్ళపల్లి రాములు(60) గుండె పోటు తో మరణించారు.విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బి ఎల్ అర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి 10,000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూపతి అశోక్, దూసరి నవీన్ గౌడ్,కృష్ణ ,అలివేలు, భారతి ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సర్దార్ పటేల్ నగర్ లో పర్యటించిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ స్థానికుల కోరిక మేరకు ఏఈ సుదీప్ రెడ్డి ని పిలిపించి కరెంటు పోల్ సంబంధించిన సమస్యను చూపించగా స్థానికుల సహకారంతో తప్పక పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా మ్యాన్ హొల్ రిపేర్ చేయాలని జలమండలి డీజీమ్ ఆశ్రిత దృష్టికి తెచ్చారు. రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను నరకాలని హార్టికల్చర్ అధికారి రాజు కి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జయసింహ, సుబ్బారావు, సురేష్, శ్రీకాంత్, నందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2 న శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి సహిత శ్రీవారి వైభవోత్సవం



శంషాబాద్ ( ప్రశ్న న్యూస్) శంషాబాద్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో వచ్చేనెల ఆగస్టు 2న శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి సహిత శ్రీవారి వైభవోత్సవము నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పొద్దుటూరి రమాదేవి రవీందర్ తెలిపారు. శనివారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఆగస్టు 2న ఉదయము 6 గంటలకు సుప్రభాత సేవ, 7 గంటలకు ఆరాధన సేవా కాలం, 8 గంటలకు సహస్రనామార్చన, 8.30 ఎనిమిదిన్నరకు బాల భోగము, 9:30 గంటలకు వసంతోత్సవము, 12:30 కు మహా భోగ నివేదన, సాయంత్రం 5 గంటలకు దర్బారు సేవా, 6 గంటలకు ఉంజల్ సేవ, 6.30 గంటలకు కళ్యాణము, రాత్రి 8:30 గంటలకు పల్లకి సేవ, తొమ్మిదిన్నర గంటలకు హారతి తో పాటు ఉదయము 10:00 గంటల నుండి 12:30 గంటల వరకు శ్రీ లక్ష్మీ నారాయణ ఇష్టి, మధ్యాహ్నము 12:30 గంటలకు 108 విశేషాలు మహా పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ధర్మకర్తలు ఎం పండరీనాథ్, పి రవీందర్, వై రాజేశ్వర్ , జగదీష్ కుమార్, సర్వేశ్వరరావు, గౌరీ శంకర్, గోపాల చారి,రాఘవేంద్ర కోరారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రావణ్



మల్కాజ్గిరి (ప్రశ్న న్యూస్) మొహరం సందర్భంగా ఓల్డ్ మల్కాజ్గిరి దర్గా వద్ద కుమ్మరి అశోక్, లక్ష్మణ్, కోటేష్, కుమార్, శంకర్ తదితరుల ఆధ్వర్యంలో దర్గాను సందర్శించి అన్నదానా కార్యక్రమం లో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జై కృష్ణ, బాల కృష్ణ, సునీల్, అభిషేక్మురళి, నందు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి టార్పాలిన్ కవర్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మంథని (ప్రశ్న న్యూస్) గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి - లింగయ్య ఇంటి పై కప్పు ఉరవడం కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి టార్పాలిన్ కవర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలోచవరం కాంగ్రెస్ పార్టీ సభ్యులు కౌటం రమేష్, కుందుర్తి ఉదయ్, భాస్కర్, కొరవేనా రవి, మంథని రాజేష్, రొడ్డ రాజేశ్వర్, మీసాల రాజు, నారెడ్ల రవి, నారెడ్ల సంతోష్, మంథని శేఖర్, కాసిపేట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేసిన

### సర్పంచ్ స్వర్ణత భాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం పిట్టల కృష్ణ నివసిస్తున్న పూరి గుడిసె దగ్ధం అయ్యిన విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని శీల నాగరాజు వల్ల బావమరిది భానుప్రసాద్ (%ఖూూా%) పిట్టలకృష్ణ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు మరియు వండుకునే సామాను అందించడం జరిగింది. ఇలాగే సహాయం చేయదలచిన వాళ్ళు సహాయం చేయాలని కోరుతున్నాము ఇప్పటివరకు పిట్టలకృష్ణ కుటుంబానికి ఇంతకుముందు ఆర్థికంగా గాని మరియు ఈ విధంగానైనా సహాయం చేసినటువంటి వారందరికీ ప్రత్యేక ధన్యవాదాల ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్. ఉపసర్పంచ్ సంతోష్ కుమార్. వార్డ్ మెంబర్ శోభన్, శీలా నాగరాజ్ దంపతులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

### కారోబార్, బిల్ కలెక్టర్ లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ )పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తమ మద్దత్తు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండదని బూటకపు హామీలిచ్చి చిన్నచిన్న ఉద్యోగులపై అధిక పని భారం మోపడమే కాకుండా కనీసం వేతనం ఇవ్వడం లేదన్నారు.కెసిఆర్ కు ఫామ్ హౌస్, ప్రాజెక్టులు కట్టడానికి నిధులు ఉంటాయి కాని ఇలాంటి పేద ఉద్యోగులకు జీతాలు పెంచండానికి నిధులు ఉండవా అని ప్రశ్నించారు.పక్క రాష్ట్రంలో వాలంటీర్ లని రెగ్యులరైజేషన్ చేస్తే మన రాష్ట్రంలో మల్టీ పర్పస్ వర్కర్ ని ఎందుకు చేయడం లేదని నిలదీశారు. ఇప్పటికైనాజి ఓ నెంబర్ 51ను సవరించి ప్రమాదంలో మరణించిన వర్కర్ కి 10 లక్షలు చెల్లించాలన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి వారికి పిఆర్సి విధానాన్ని అమలుపరిచి పర్మినెంట్ చేయాలన్నారు. అదేవిధంగా 12 గంటల పని దినాన్ని రద్దు చేసి వారిచే వెట్టి చాకిరీ విధానానికి స్వస్తి పలకాలన్నారు. లేబర్ ఆక్ట్ ప్రకారం ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా అర్హతలు ఉన్న కారోబార్లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి కనీస మౌలిక ఏర్పాట్లు చేయాలని లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్,పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి అరె ఓదెలు ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు బూడిద రాజు,మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు చంద్ పాషా,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఎడ్ల సదశివ్,కాసిపేట సంతోష్,కనుకట్ల సుధాకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం - కార్పొరేటర్ వి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్లో మొహారం పండుగ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల పండుగ మొహర్రం మత సామరస్యాన్ని చాటుతోందని ,బస్తీలో తరతరాలుగా ముస్లింలు, హిందువులు సమైక్యంగా పండుగను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి ప్రతీక మొహర్రం పండుగ నిలుస్తుందని ,ధర్మ పరిరక్షణ, మానవ సేవ,త్యాగం వంటి మహత్తర సందేశాన్ని మొహర్రం గుర్తు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబుమియా, ముక్తర్, సలీం, ఖాజా,రామకృష్ణ,అంకా రావు, రాయిూస్, మహమ్మద్,శమిమ్, అఫ్రీన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో సినారె విగ్రహాలు నెలకొల్పాలి సినారె జయంతి సభలో కొండేల మారుతి



మంథని( ప్రశ్న న్యూస్) జ్ఞాన పీఠం అవార్డు గ్రహీత తెలుగు సాహిత్య సవ్యసాచి సినీ గేయ రచన విఖ్యాతులు స్వర్గీయ సినారె విగ్రహాలను తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్టాపించాలని ఆయన జయంతి కార్యక్రమంలో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి పేర్కొన్నారు. తెలుగు వారి ముద్దు బిడ్డ మేధోనిది స్వర్గీయ సింగిరెడ్డి నారాయణ రెడ్డి సాహిత్య సామ్రాట్ గా తెలుగు భాష కు నిరంతరంగా వారి జీవన గమనం వరకు విశిష్ట సేవలందించిన మహానుభావుడన్నారు.సాహిత్యమే శ్వాసగా ద్యాసగా వృత్తి ప్రవృత్తిగా పరితపించిన సినారే విగ్రహాలు ఇటు తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ ల లోని ముఖ్య నగరాల్లో స్థాపించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఉభయ ముఖ్యమంత్రులతో ప్రాతినిధ్యం వహిస్తామన్నారు కరీంనగర్ హైదరాబాద్ అమరావతి వైజాగ్ తిరుపతి కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ ప్రక్రియలో సాహితీ వేత్తలు సముచిత కృషి చేయాలని అన్నారు.ఈమేరకు మంథనిలో కూడ విగ్రహ స్థాపనకు మంథని మున్సిపల్ ఛైర్ పర్సన్ పుట్ట శైలజ, పెద్దపల్లి జడ్ పి ఛైర్మన్ పుట్ట మధుకర్ ను సంప్రదించనున్నమన్నారు.స్వర్గీయ సింగిరెడ్డి నారాయణరెడ్డి విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉభయ రాష్ట్రాల వారీగా కృషి జరిపేలా తగు కార్యాచరణతో సభ్యుల నియమాకం చేస్తామన్నారు. మంథని విద్యార్థి యువత కార్యాలయం లో నిర్వహించిన సినారె జయంతి వేడుకలలో పాల్గొని ప్రసంగించిన టి.ఆర్.ఎస్ నాయకులు తాటి బుచ్చన్న గౌడ్, రామడుగు మారుతి రావు,మేడగోనీ రాజమౌళి గౌడ్ లు తమ సంఘీభావం ప్రకటించారు. సినారె విగ్రహాల స్థాపనలో తగు కృషి చేస్తామని మద్దతు ప్రకటించిన సమావేశ ప్రారంభంలో సినారె విగ్రహ సమాచార సమగ్రత పోష్టర్లను ఆవిష్కరించారు.

# ధర్పల్లి మండలాల్లో పర్యటించిన ఆర్టీసీ చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్





ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజమాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ ప్రాజెక్ట్ రామడుగు గ్రామల లో చెరువు కింద కొట్టుకుపోయిన పొలాల రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రాముడు ప్రాజెక్టును, సందర్శించి గంగమ్మ తల్లికి, కట్ట మైసమ్మ తల్లికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్పల్లి మండలంలో రామడుగు ప్రాజెక్ట్ గ్రామములో దెబ్బతిన్న ఆర్ అండ్ బి రహదారులు, రోడ్ లను పరిశీలించిన ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ధర్పల్లి మండల లంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలతో మేమకమయ్యారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, తూములు, బ్రిడ్డిల పరిస్థితులను ఆయన సమీక్షించారు. పంట పొలాలు మునిగిన చోట రైతులతో మాట్లాడి వారిని పరామర్శించారు. భరోసా ఇచ్చారు, అండగా ఉంటానని అభయం ఇచ్చారు.మునిగిన పొలాల రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వివిధ చెరువుల పునరుద్ధరణ చేసిన విషయం తెలిసిందే, ముఖ్యంగా నిజామాబాద్ గ్రామీణ ప్రాంతంలో మిషన్ కాకతీయ ద్వారా కోట్ల రూపాయలతో నిర్మించిన అనేక చెరువులను పునరుద్ధరణ చేసుకోగలిగాం. కెసిఆర్ గ ముందు చూపుతోనే, ఇంతటి భారీ వర్షాలకు కూడా, చెరువు కట్టలు అలుగులు,తూములు,చెక్కుచెదరకుండా ఉన్నాయి, గత 50 సంవత్సరాలు క్రితం నిర్మించినటువంటి,తుములను, కల్వర్టులను, చెరువు అలుగులు కొంతమేరకు దెబ్బతిన్నాయి అని అన్నారు.గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షానికి చెరువులన్నీ నిండుకుండ లాగా మారాయి, ముఖ్యంగా రామడుగు ప్రాజెక్ట్ నిండుగా ఉన్నాయి, అవుట్ ఫ్లో, ఇన్ఫో సమానంగా ఉన్నాయి, ఎక్కడ కూడా ప్రాణం నష్టం జరగలేదు, అక్కడక్కడ కొన్నిచోట్ల, నీరు ఎక్కువగా నిండడంతో, చెరువు కట్టలు తెగిపోకుండా తూములను తెరవడం జరిగింది అని అన్నారు.రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు, కొంత పొలం నష్టం వల్ల, కొంతమేరకు అసంతృప్తిగా ఉన్నారు, రెవెన్యూ అధికారులు ఎక్కడెక్కడ డ్యామేజ్ అయిందో పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, ఎంపీపీ నల్లసారిక హనుమంతు రెడ్డి ,ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, వయిస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ ,సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి ,రామడుగు వి డి సి చైర్మన్ రాజారెడ్డి , టిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, సురేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ వర్ధంతి - నివాళులర్పించిన రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ముల ముకేశ్ గౌడ్ 4వ వర్ధంతి సందర్భంగా ఎక్సహిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సంతాపసభకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్.ఈ కార్యక్రమంలో రాములు గౌడ్,భారత్ యాదవ్,కుమార్ సాగర్,కిరణ్ రెడ్డీ,పవన్,సాయిలు,శ్రీకాంత్ నాయక్, వినోద్ రెడ్డీ, రాజు, బాల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన

# మంత్రి చెల్లుబోయిన

**కోనసీమ** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలోని కే గంగవరం మండలంలో వివిధ గ్రామాల్లో తరచుగా గోదావరి వరదలకు ముంపుకు గురవుతున్న ప్రజానీకానికి ఆదుకునే విధంగా తన వంతు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, సమాచార సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ తెలిపారు. శనివారం మంత్రి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కే గంగవరం మండలం కోటిపల్లి, కోళ్ల ,సుందరపల్లి, మసకపల్లి ,కమ్మవారి సావారం గ్రామాల్లో గోదావరి నది ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తరచుగా ముంపుకు గురవుతున్న మసకపల్లి, సుందరపల్లి, కమ్మవారి సావారం గ్రామాలతో పాటు లోతట్టు ప్రాంతాల వారికి ఏ విధంగా ఆదుకోవాలి, భరోసా ఇచ్చే విధంగా ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు తెలియజేశారు

## గడపగడప కార్యక్రమం 260 రోజు అంబాజీపేటలో ముగింపు

**అంబాజీపేట** మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో మెట్ల కాలనీలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 260 రోజులతో పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముగింపు పలికారు. తరువాత వ్యవసాయ మార్కెట్ యార్డ్వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు గౌరవం పెరిగేలా పదవులతో పాటు మహిళలకు అధిక ప్రాధాన్య ఇచ్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు 260 రోజు అంబాజీపేట లో ముగింపు కార్యక్రమానికి వైసీపీ కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే చిట్టిబాబుకు గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు వాసంశెట్టి చిన్నబాబు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ నేతల నాగరాజు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## రోడ్డు మరమ్మత్తులు చేపించిన మాదారం పోలీసులు



**తాండూర్** తాండూర్ రూరల్ సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లచ్చు పటేల్ గూడ కు నర్సాపూర్ నుండి వెళ్లే రోడ్డు కొద్ది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతినడం తో రాకపోకలు నిలిచిపోయాయి. ఈరోజు నీటి ప్రవాహం కూడా తగ్గడం తో రోడ్డు మార్గం లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజల ప్రయాణానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది అని ప్రజల అవస్థలను గుర్తించి బెల్లంపల్లి ఏసీపీ సదయ్య ఆదేశాల తో తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు సూచనలు ప్రకారం , మాదారం ఎస్ఐ రాజశేఖర్, గ్రామ సర్పంచ్, విలేజ్ పోలీస్ మల్లేష్, ఫ్రెండ్లీ పోలీస్, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ రోజున ప్రజలు అత్యవసర సమయాల్లో ఇబ్బందులకు గురికాకూడదు అని మానవతా దృక్పదం తో తాత్కాలిక మట్టి రోడ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తెలుసుకొని రోడ్డు మరమ్మత్తులు చేపించిన పోలీస్ అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అనంతరం తాండూర్ సీఐ మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. ప్రస్తుతం వర్షం కొంచెం తగ్గుముఖం పట్టినప్పటికీ చెరువులు, నాళాలు, వాగులు నిండుగా ఉన్నాయి మరియు కొన్ని ప్రాంతాలలో కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు కొంతమంది పోలీస్ వారి హెచ్చరికలు, సూచనలు చేసిన పట్టించు కోకుండా వాహనాలతో వరద నీటి నుండి దాటడానికి ప్రయత్నం చేస్తున్నారు అట్టి చర్యలు ప్రమాదకరం. రేపు, ఎల్లుండి సెలవులు కావున చాలా మంది ఇతర ప్రాంతాల నుండి, స్థానిక ప్రజలు వరద నీరు ప్రవహించే ప్రాంతాలను చూడడానికి, చేపల వేటకు వచ్చే అవకాశం ఉంది కావున ముందస్తుప్రజల భద్రత మరియు ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించగలరు అని సీఐ కోరడమైనది. తాండూర్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.

## 31న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో "సిపిఎస్ రద్దు పైన సానుకూల నిర్ణయం ప్రకటించాలి

**సూర్యాపేట** ఈ నెల 31న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో సిపిఎస్ రద్దు గురించి చర్చించి, సానుకూల నిర్ణయం ప్రకటించాలని టి ఎస్ సి పి ఎస్ ఇ యూ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు శనివారం నాడు కోదాడలో పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక సామాజిక భద్రత, గ్యారెంటీ లేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ అమలు చేయాలని రాష్ట్రంలో 2 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ కుటుంబాలు గత 7 సంవత్సరాల నుండి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో అనేక పోరాట ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వాన్నీ కోరుతున్నారు. నెల 16 నుండి 31 వరకు టి ఎస్ సి పి ఎస్ ఇ యూ సారధ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల లో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర దిగ్విజయంగా నిర్వహించబడుతున్నది. కొద్ది నెలలలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఇప్పుడున్న ప్రభుత్వమే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాల్సిందే నని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు వివిధ దశలలో పోరాట ఉద్యమాల ద్వారా డిమాండ్ చేస్తున్నా యి. ఉద్యోగుల స్నేహపూరిత ప్రభుత్వం అని చెప్పుకునే ,ధనిక రాష్ట్రంలో ఎన్నికలకు ముందే సిపిఎస్ ని రద్దుచేసి దక్షిణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా ఆదర్శంగా నిలవాలని, తుదనుగుణంగా ఈనెల 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకొని ప్రకటించాలని కోరారు.

## మన ఊరు మన గుడి మన బాధ్యత ఆలయాల శుభ్రత సేవకు ప్రజల నుంచి విశేష స్పందన



**నంద్యాల** పట్టణానికి చెందిన సుమారు 80 మంది భక్తాదులు శనివారం మంత్రాలయ రాఘవేంద్ర స్వామి ఆలయ కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవలో పాల్గొనడం జరిగిందని మన గుడి, మన ఊరు, మన బాధ్యత వ్యవస్థాపకులు శివకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉన్న ఆలయాలను కోయిల్ ఆల్వార్ తిరుమంజన సేవా ద్వారా ఆలయాలను శుభ్రపరిచి, స్వామి, అమ్మవార్లకు ఉపయోగించే వస్తువులను శుభ్రపరచడమే ధ్యేయంగా మన ఊరు, మన గుడి, మన బాధ్యత సేవకులు పనిచేస్తున్నారని తెలిపారు. మేము చేస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, వ్యాపారస్తులు అన్ని వర్గాలకు చెందిన వారు సేవకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణామయ విద్యాసంస్థల డైరెక్టర్ దండే వెంకట నరేష్, పిట్ట గోపీనాథ్, కటకం రఘువీర్, మామిళ్ళ నాగరాజు, వెంకటేశ్వర్లు, నేతి రమేష్, బండారి శ్రీనివాసులు, కోడిగంటి శ్రీనివాసులు, సేగు నరేష్, తులువ రామకృష్ణ, బిగాని ప్రసాద్, రాగే హరిప్రసాద్, ఆర్కెస్ట్రా ప్రభాకర్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## తమ్మిలేరులో పడి ఇంటర్ విద్యార్థి మృతి

**ఏలూరు** ముసునూరు మండలం ఎల్లాపురం గ్రామంలో శనివారం తమ్మిలేరు వాగులో ఈతకు వెళ్ళిన ఒక విద్యార్థి వాగులో పడి మరణించాడు. ముసునూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు ఎల్లాపురం గ్రామ సమీపంలో ఈత కొట్టేందుకు తమ్మిలేరు వాగు వద్దకు వెళ్లారు. నలుగురిలో నర్రా శ్రీబాబు (17) వాగు నీటిలో కొట్టుకుపోయాడు. మిగతా ముగ్గురు వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించారు. వాగులో శ్రీబాబు కోసం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ లోగా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాలించగా వాగులో ఏర్పడిన ఒక గొయ్యిలో శ్రీబాబు మృతదేహాన్ని గుర్తించి వెలికితీసారు. మృతదేహాన్ని నూజివీడు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. మృతుడు ఏలూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడని పోలీసులు తెలిపారు. ముసునూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

## కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు



**భూపాలపల్లి :** ఎగువన వర్షాలతో కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద పోటెత్తడంతో త్రివేణీ సంగమం వద్ద నీటిమట్టం 13.29 మీటర్లకు చేరింది. దీంతో పుష్కరఘాట్ మెట్ల నుంచి రోడ్డుపైకి వరద నీరు చేరింది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద. మేడిగడ్డ బ్యారేజీకి 13.37 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం. దీంతో 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న అన్నారం బ్యారేజీకి 5.11 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహం వస్తుండటంతో 66 గేట్లు ఎత్తి 5.11 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, నిజాం సాగర్ ప్రాజెక్టుకు 20 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో అధికారులు నాలుగు గేట్ల ద్వారా వచ్చిన నీటిని వచ్చినట్లే విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 1404.66 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు. అదేవిధంగా 17.802 టీఎంసీల నీటికిగాను 17.311 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

## బిసిలకు అండగా నిలిచిన "జీవన్"

### - సన్మానించిన బి.సి.నేతలు



**జగిత్యాల** ఉన్నతవర్గానికి చెందినా బీసీల రిజర్వేషన్ల పెంచాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వాలకు వినిపించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బిసి సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. శనివారం బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, సహా కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీకూరీ శ్రీహరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జాజాల రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, జిల్లా కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్ లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మీ నారాయణతోపాటు పలువురు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు కేవలం 25 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం అన్యాయమని లోకానిక్ చాటారన్నారు. మిగతా రాజకీయ పార్టీలు జీవన్ రెడ్డి బాటలోకి రావాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీల్లో బిసి నాయకుల్లా పనిచేస్తున్న, మంత్రులుగా చెలామణి అవుతున్న ఎవరు బిసి రిజర్వేషన్ల పై మాట్లాడకపోవడంతోనే బిసిలకు అన్యాయం జరుగుతోందన్నారు. తనదైన శైలిలో స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడిన తీరుతోనైన బిసి నాయకులు, ప్రజాప్రతినిధులు స్పృహలోకి రావాలని వారు కొరారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించుకోవడం మానుకోవాలి

### - కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్



**జగిత్యాల,** నాలుగు దశబ్దాలా రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డినీ విమర్శించడం మానుకోవాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్ గౌడ్ పలువురు నేతలతో కలిసి ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన వ్యక్తిగా భావింపబడినప్పటికీ, వారికి ఉన్నటువంటి రాజకీయ అనుభవం, సామాజిక దృక్పథంతో బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పనతోపాటు ముఖ్యంగా యువతకు వాసటగా నిలిచేవిధంగా బలహీన వర్గాల నిరుద్యోగులకు మరియు విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో ప్రస్తుతం అమలు చేయబడుతున్న రిజర్వేషన్లు 25 శాతం నుండి మరింత ప్రోత్సాహకం కోసం 40శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొనటం హర్షణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బలహీన వర్గాలకు కనీసం రెండు సీట్లు కేటాయించబడేవిధంగా దాదాపు 40సీట్లు కేటాయించాలని ఆలోచిస్తున్న తరుణంలో బలహీన వర్గాల వక్షాన నిలబడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావణి కేవలం రాజకీయంగా విమర్శించడం దురదృష్టకరమన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత దక్కేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన తరుణంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్ రెడ్డిని సమర్థించవలసిందిపోయి, విమర్శించడం మానుకోవాలని వెంకటేశ్ గౌడ్ హితవు పలికారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముంజాల రఘువీర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా నాయకులు పోతునక మహేశ్, పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో జిల్లా న్యాయమూర్తి నీలిమ ప్రత్యేక పూజలు



**కోరుట్ల** పట్టణంలోని ఆదర్శనగర్ లో గల అష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో అధిక శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ నీలిమ కుటుంబ సమేతంగా విచ్చేసి అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మి నారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి గాజులు చీర ఒడి బియ్యం అందజేసి ఆశీర్వచనాన్ని అందించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కటుకం రాజేంద్రప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ రాజునాయక్ ,అర్చకులు రామకృష్ణమాచార్య ఇందుర్తి మధుసూదనా చారి, తిరుకోవెల ప్రసాద్ ,చిలుక గంగాధర్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మదనపల్లె మార్కెట్లో టమాటా రికార్డు మోత..



**మదనపల్లె** అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మార్కెట్లో టమాటా ధర రికార్డు మోత మోగింది. శనివారం కిలో నాణ్యమైన టమాటా రూ.196 పలికింది. అత్యల్పంగా కిలో రూ.140 ధరను నమోదు చేసింది..దీంతో వినియోగదారుల్లో గుబులు మొదలైంది. మదనపల్లె మార్కెట్కు శనివారం కేవలం 253 టన్నుల సరకు మాత్రమే వచ్చింది. బయట ప్రాంతాల్లో దిగుబడి లేకపోవడం, మదనపల్లె ప్రాంతంలో సీజన్ చివరి దశ కావడం వంటి కారణాలతో ధరలు రికార్డు స్థాయిలో నమోదు అవుతున్నాయని వ్యాపారులు, అధికారులు చెబుతున్నారు. మదనపల్లె మార్కెట్లో మొదటి రకం కిలో టమాటా రూ. 160 - రూ. 196, రెండవ రకం రూ.120 - రూ.156 వరకు పలికింది. 25 కేజీల బుట్ట ధర రూ.4500 - రూ 4900తో వ్యాపారులు కొనుగోలు చేశారు..

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై జిట్టా బాలకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు

### - కిషన్ రెడ్డి సమైక్యవాది అంటూ ఆరోపణ
### - బిజెపితో బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందం
### - కిషన్ రెడ్డికి అధ్యక్ష పదవి కేసీఆర్ పుణ్యమే





**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డిపై తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కిషన్ రెడ్డిని సమైక్యవాదిగా అభివర్ణించారు. శనివారం జిట్టా మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాలతోనే కిషన్ రెడ్డి తనను బీజేపీ నుంచి సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్టీలో మరో నాయకుడు ఎదగొద్దనేది కిషన్ రెడ్డి ఆలోచన అన్నారు. ఎన్నికల తర్వాత ఇతర పార్టీలను చీల్చి తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ ప్లాన్ చేస్తోందన్నారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే కిషన్ రెడ్డికి బీజేపీ అధ్యక్ష పదవి అంటూ వ్యాఖ్యలు చేశారు. భద్రాచలం రాముడి గుడిని అభివృద్ధికి చేయలేని సిగ్గు శరం లేని మంత్రి కిషన్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. కుట్రలో భాగంగానే బీజేపీని బలోపేతం చేసిన బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యత నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు.

### మీడియాకు లీకులిచ్చి..

స్వయంగా ఈటల రాజేందర్ బీజేపీని బలహీనపరిచారన్నారు. అమిత్ షా, జేపీ నడ్డాలను తిట్టిన రఘునందనరావును కిషన్ రెడ్డి సంకలో పెట్టుకుని తిరుగుతున్నారని మండిపడ్డారు. తనను సస్పెండ్ చేసేకంటే ముందు రఘునందనరావు, ఈటల, ఏ.చంద్రశేఖర్, రవీందర్ నాయక్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ విషయంలో మోదీ, అమిత్ షాలు కల్లబొల్లి మాటలు చెప్పున్నారన్నారు. కేసీఆర్‌తో ఒప్పందంలో భాగంగానే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డిని మునుగోడులో బలిపశువును చేశారన్నారు. లోపాయికారి ఒప్పందంలో భాగంగానే కవిత లిక్కర్ స్కాం కేసు నిర్వీర్యం చేశారన్నారు. బీజేపీని హైదరాబాద్‌కే పరిమితం చేసిన ఘనత కిషన్ రెడ్డిదే అని అన్నారు. హిందుత్వ పార్టీగా చెప్పుకునే బీజేపీ రాజసింగ్‌పై సస్పెన్షన్ ఎందుకు ఎత్తివేయటం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్‌ను కేసీఆర్ అరెస్ట్ చేయిస్తారనే భయం బీజేపీకి పట్టుకుందని జిట్టా బాలకృష్ణారెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# పొలిటికల్ చౌరస్తాలో షర్మిల

పడిపోయిందని చెబుతున్నారు. డీకే శివకుమార్ ద్వారా హైకమాండ్ పై ఒత్తిడి తెచ్చినప్పటికీ ఫలితం సానుకూలంగా రాలేదని చెబుతున్నారు. కాంగ్రెస్ లో విలీనం చేస్తే పాలేరు టిక్కెట్ కూడా ఇచ్చేది లేదని అసలు తెలంగాణ రాజకీయాల్లో అంగీకరించబోమని కాంగ్రెస్ సీనియర్లు తెగేసి చెబుతున్నట్లుగా తెలుస్తోంది.

### పార్టీలో షర్మిల తర్వాత మరో నేత లేరు

పార్టీలో ఒక్కరంటే ఒక్క ప్రముఖ నాయకుడు కూడా లేరు. నియోజకవర్గ స్థాయి నేత కూడా లేరు. ఆమె పాలేరులో పోటీ చేయాలనుకుంటున్నారు. అక్కడ ఆమె కూడా నియోజకవర్గ స్థాయి నేతో కాదో ఎవరికీ తెలియడం లేదని తెలంగాణ రాజకీయ నేతలు సెటైర్లు వేస్తున్నారు. షర్మిల పార్టీ పెట్టిన కొత్తలో చాలా మంది నేతలు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపించారు. కానీ ఏపీ నుంచి వచ్చిన సూచనల్లాంటి హెచ్చరికలతో చాలా మంది డ్రాప్ అయిపోయారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా చేరుతామని సంకేతాలు పంపారు కానీ చివరికి వెనక్కి తగ్గారు. చేరిన ఒకరిద్దరు నేతలు చప్పుడు చేయడం లేదు. ఇప్పుడు కాదు డిసెంబర్‌లో ఎన్నికలు వచ్చినా షర్మిల పట్టుమని పది మంది గట్టి అభ్యర్థుల్ని నిలబెట్టలేని పరిస్థితి ఉందని ఎక్కువ మంది అభిప్రాయం.

### పాదయాత్ర ప్రారంభంపైనా ఆలస్యమవుతున్న కసరత్తు

మరో వైపు ఆగిపోయిన పాదయాత్రను మళ్లీ ఎప్పుడు ప్రారంభించాలన్న దానిపై ఆమెకు క్లారిటీ లేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పాదయాత్ర చేయలేదు. అంతే కాదు టీవల వైఎస్ జయంతి రోజున పాలేరులో సభ పెడితే రెండు వందల మందిని కూడా సమీకరించలేకపోయారు. ప్రస్తుతానికి ఆమె పేరుతో మీద టీఆర్ఎస్ సర్కార్ ను విమర్శిస్తూ రోజుకో ట్వీట్ పెడుతున్నారు తప్ప..క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యక్రమాలు లేవు. అన్ని పార్టీలు రాజకీయంగా యాక్టివ్ గా మారిపోయాయి. కానీ బరిలోకి దిగి ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో షర్మిల ఉండిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. ఏపీలో రాజకీయాలు చేయాలనక్నుంటే మాత్రం అక్కడ రెడ్ కార్పెట్ వేస్తారని నిర్ణయం తీసుకోవాల్సింది ఆమెనని కాంగ్రెస్ వర్గాలు సంకేతాలు పంపుతున్నాయి.

# టార్గెట్ 2024

తెలుస్తోంది. ఈ చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని యాత్ర 2 ప్రారంభ తేదీ, రూట్‌మ్యాప్ మీద ఇంకా చర్చలు జరపాల్సి ఉందని ఏఐసీసీ సభ్యుడు ఒకరు తెలిపారు. గతేడాది సెప్టెంబరు 7న కన్యాకుమారిలో ప్రారంభమైన భారత్ జోడో యాత్ర, 2023 జనవరి 30న శ్రీనగర్‌లో ముగిసింది. తన పాదయాత్రను ప్రారంభానికి ముందు అహ్మదాబాద్‌లోని మహాత్మాగాంధీ స్మారకం వద్ద రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు.దీంతో గాంధీ జన్మస్థలం పోర్‌బందర్ నుంచి రెండో విడత యాత్ర మొదలుపెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. పోర్‌బందర్ నుంచి పలు రాష్ట్రాల గుండా త్రిపురలోని అగర్తలతో యాత్ర ముగిసేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇదే సమయంలో యాత్ర 2.0లో ఉత్తర్ ప్రదేశ్‌లోని ఎక్కువ నియోజకవర్గాలు మీదుగా సాగేలా ప్లాన్ చేస్తున్నట్టు యూపీ కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిజ్‌లాల్ ఖబ్రీ అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర రెండో దశలో యూపీలో ఎక్కువ సమయం గడపాలని పార్టీ కార్యకర్తలు, రాష్ట్ర నాయకత్వం కోరుకుంటోందనిని ఖబ్రీ చెప్పారు. ఆయన యాత్ర 2.0 ఆగస్టు 15 లేదా అక్టోబర్ 2 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్రలో ఘజియాబాద్, భాగ్పత్, షామ్లీ జిల్లాల్లో మాత్రమే రాహుల్ పాదయాత్ర సాగింది. రాహుల్ ఘజియాబాద్ నుంచి 130కిలోమీటర్లకు పైగా నడిచి హరియాణాలోకి ప్రవేశించారు. షామ్లీ, బాగ్‌పత్‌లోని కొన్ని ప్రాంతాలను కవర్ చేశారు. యూపీలో రాహుల్ పాదయాత్రపై ప్రశ్నలు లేవనెత్తారు. రెండో దశలో రాష్ట్రంపై ఫోకస్ పెడతారని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. రెండో దశలో రాహుల్ రెండు వారాలకు పైగా యూపీలో గడిపే అవకాశం ఉందని, ఈ మార్గం దాదాపు రెండు డజన్ల పార్లమెంటరీ నియోజకవర్గాలను కవర్ చేస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# ప్రజానాడీని పట్టలేక పోతున్న సర్వే సంస్థలు

ఈ నేపథ్యంలో ఇప్పటివరకు పలు సర్వే సంస్థలు ప్రజానాడీని అంచనా వేసే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఆయా సర్వే ఫలితాలు కూడా ఏ పార్టీకి స్పష్టమైన అధికారాన్ని కట్టబెట్టడం లేక పోతున్నాయి. దీంతో ఈసారి గెలుపును అంచనా వేయడం కష్టమే అని విశ్లేషకులుతమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల పలు సంస్థలు నిర్వహించిన సర్వే ఫలితాలలో వైసీపీ 24 లోక్ సభ స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉందని, టీడీపీ ఒక్క సీటుకే పరిమితం అవుతుందని, జనసేన పార్టీ ఖాతా తెరిచే అవకాశమే లేదని అంచనా వేసింది. ఇక ఇటు తెలంగాణలో బీఆర్ఎస్ 9-11 స్థానాలు, కాంగ్రెస్ 2-3 స్థానాలు, బీజేపి 3-5 స్థానాలను సొంతం చేసుకునే అవకాశం ఉందని ఈ సర్వే వెల్లడించాయి. ఇక తాజాగా 28న మరో సంస్థ నిర్వహించిన సర్వేలో కాస్త భిన్న ఫలితాలు కనిపించాయి. ఏపీలో వైసీపీ 18 సీట్లు, టీడీపీ 7 సీట్లు కైవసం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించగా, తెలంగాణలో బీజేపి 6 స్థానాల, బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 2 లోక్ సభ స్థానాలను సొంతం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించాయి. దీంతో సర్వేలు కూడా ప్రజానాడీని అంచనా వేయడంలో తడబడుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఏపీలోను, ఇటు తెలంగాణ లోను ఈసారి ఎన్నికలు మాత్రం అన్నీ పార్టీలకు కీలకంగా మారాయని చెప్పక తప్పదు. ప్రజలు కూడా ఈసారి పార్టీలకు మిశ్రమంగా ఫలితాలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఏ పార్టీ స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తుందో ఊహించడం కష్టమే అని విశ్లేషకులు వారి అభిప్రాయాలను వెళ్ళబుచ్చుతున్నారు. మరి తెలుగు రాష్ట్రాల ఫలితాలు ఎలా ఉండబోతున్నయో వేచి చూడాల్సిందే.

# ఊహించని వ్యూహం అమలు చేస్తున్న చంద్రబాబు

నందికొట్కూరులో చంద్రబాబు బహిరంగ సభ ఉంటుంది. అనంతరం మచ్చుమర్రి ఎత్తిపోతల పథకం సందర్శిస్తారు. ఆగస్టు 2న మాల్యాల ఎత్తిపోతల పథకం సందర్శన ఉంటుంది. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిశీలిస్తారు. నందికొట్కూరు గోరకల్లు రిజర్వాయర్ సందర్శించిన తర్వాత పాణ్యం, బనగానపల్లి, కోవెలకుంట్లలో పర్యటిస్తారు. జమ్మలమడుగులో చంద్రబాబు రాత్రి బస చేస్తారు. ఆగస్టు 3న గండికోట రిజర్వాయరు సందర్శిస్తారు. పైడిపాలెం రిజర్వాయర్ పరిశీలిస్తారు. ఆగస్టు 4న అమిద్యాలలో నిలిచిపోయిన బిందు సేద్యం ప్రాజెక్టు పరిశీలన చేస్తారు. తర్వాత ఒంటిమెట్ట వద్ద నిలిచిపోయిన జీడిపల్లి-బీటీపీ కాలువ పరిశీలన జరిపి ఆత్మకూరు సమీపంలో ఆగిపోయిన జీడిపల్లి-పేరూరు కాలువ పనులు చూస్తారు. ఆగస్టు 4న కళ్యాణదుర్గంలో భైరవానితిప్ప ప్రాజెక్టు, పేరూర్‌లో ఇతర ప్రాజెక్టులు పరిశీలిస్తారు. ఇలా ఇటీవల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వైసీపీ సర్కార్ నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పరిశీలిస్తారు. చంద్రబాబు ప్రాడెక్టుల పర్యటన తర్వాత కోస్తా ప్రాజెక్టులు.. ఆ తర్వాత పోలవరం వద్దకూ వెళ్లే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల పరిశీలనను టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

### జరిగిన నష్టాన్ని ప్రజలకు నేరుగా తెలియచెప్పే ప్రయత్నం

మామూలుగా అయితే ఎన్నికలకు సన్నాహకంగా చేసే పర్యటనలు బహిరంగసభలు లేదా రోడ్ షోలతో పూర్తి చేస్తారు. కానీ చంద్రబాబు స్టైల్ మార్చారు. రోడ్ షోలు, బహిరంగసభల కన్నా అసలు ప్రజలకు వైసీపీ పాలన వల్ల ఎంత నష్టం జరిగిందో వివరించాలనుకుంటున్నారు. టీడీపీ ఉన్నప్పుడు ఆయా ప్రాజెక్టుల్లో పనులు నిరంతరాయంగా జరుగుతూ ఉండేవి. గత నాలుగేళ్లుగా పనులు జరగడం లేదు. ఈ విషయాన్ని ప్రజలకు గుర్తు చేయడం కీలకమని అనుకుంటున్నారు. టీడీపీ ఉన్నట్లయితే ఆ ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆ ప్రాంత వాసుల రాత మారిపోయేదని గుర్తు చేయనున్నారు. మళ్లీ టీడీపీ వస్తేనే ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందని జగన్ వల్ల కాదని ఓటర్ల మనసులోకి బలంగా పంపేందుకు ఈ టూర్లను ఉపయోగించుకుంటున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

### ఒక్క ప్రాజెక్టులే కాదు, పరిశ్రమలు ఇతర రంగాలపై ప్రజెంటేషన్లు, పర్యటనలు కూడా

చంద్రబాబునాయుడు వ్యూహాత్మకంగా వెళ్తున్నారని భావిస్తున్నారు. ఓ వైపు నారా లోకేష్ పాదయాత్ర సాగుతోంది. మరో వైపు చంద్రబాబునాయుడు వివిద అంశాలు ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి వైఫల్యాల వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని ప్రత్యక్షంగా వివరించేందుకు రంగంలోకి దిగుతున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై పర్యటనలు పూర్తయిన తర్వాత ఆయన పారిశ్రామిక రంగంపై ప్రజెంటేషన్లు ఇచ్చి పర్యటనలు జరిపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ తర్వాత రోడ్లు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం వంటివాటిపైనా చంద్రబాబు ప్రజల ముందు వాస్తవాల్ని పెడతారని చెబుతున్నారు. ఈ వ్యూహం వినూత్నంగా ఉందని చంద్రబాబు పాలనకు వైసీపీ పాలనకు మధ్య తేడా ప్రజలకు అర్థమవుతుందని అప్పుడు ప్రజలు నేరుగా నిర్ణయం తీసుకోగలరని అంటున్నారు.

# బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి

కేటాయించింది. పార్టీ చీఫ్ నడ్డా తాజా నియామకాలపైన ఉత్తర్వులు జారీ చేసారు. బీజేపీ తెలంగాణ ఎంపీ బండి సంజయ్‌కు ప్రమోషన్ లభించింది. ఆయనకు అధిష్ఠానం కీలక పదవి అప్పగించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్‌ను నియమిస్తూ జాతీయ నాయకత్వం కొద్ది సేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. ఇక ఏపీ బీజేపీ నేత సత్యకుమార్‌కు సైతం మరోసారి జాతీయ కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ బీజేపీ నిర్ణయం తీసుకుంది. కిషన్ రెడ్డి స్థానంలో బండికి కేంద్ర మంత్రిగా అవకాశం దక్కుతుందని భావించారు.కానీ తాజాగా బండి సంజయ్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బండి సంజయ్ ను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించటం పైన పార్టీలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. బండి ద్వారా పార్టీకి జోష్ వచ్చిందని, ఎన్నికల సమయంలో తప్పించటం సరైంది కాదనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ సుముఖంగా లేరని సమాచారం. సాధారణ కార్యకర్తగానే ఉంటానని చెబుతూ వచ్చారు. ఈ క్రమంలోనే పార్ట బండికి ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించింది. పార్టీలో యాక్టివ్ గా ఉన్న డీకే అరుణకు జాతీయ కార్యవర్గంలో ప్రాధాన్యత కల్పించారు. ఏపీలో అధ్యక్ష రేసులో చివరి వరకు ఉన్న సత్యకుమార్ కు ఇప్పుడు మరోసారి జాతీయ కార్యదర్శిగా అవకాశం కల్పించింది. ఏపీలో బాధ్యతలు పురందేశ్వరికి అప్పగించటంతో సత్యకుమార్ ను జాతీయ కార్యదర్శి పదవిలో కొనసాగించాలని పార్టీ నిర్ణయించింది. తెలంగాణలో ఎన్నికల సమయంలో మార్పులు చేస్తున్న నాయకత్వం..అదే సమయంలో పార్టీలో చేరికలను ప్రోత్సహిస్తోంది గతంలో కాంగ్రెస్ లో పని చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇద్దరు బీజేపీలో చేరనున్నారు. బీజేపీ తెలంగాణ ముఖ్య నేతలు ఢిల్లీ బాట పడుతున్నారు. అధిష్ఠానం తీసుకున్న నిర్ణయంపై బండి సంజయ్ అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల ప్రాణాలు వారికి పూచిక పుల్లలతో సమానం

సోమవారం లోపు ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో కదలిక రావాలన్నారు. లేకపోతే పార్లమెంటులో సోమవారం నితిన్ గడ్కరీకి నివేదిస్తామని చెప్పారు. అక్కడి నుంచి మల్కాజిగిరికి చేరుకున్న రేవంత్‌రెడ్డి అక్కడి కాలనీల్లో పర్యటించారు.

### ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాల రక్షణపై లేదా.?

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజల ప్రాణాలపై లేదని దుయ్యబట్టారు. వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికలను తెలంగాణ సర్కార్ పట్టించుకోలేదని, ఫలితంగా 30 మంది ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. వరదలతో అల్లాడుతున్న ప్రజలను పట్టించుకోకుండా, వరద ముప్పుపై సమీక్షలు చేయకుండా సీఎం కేసీఆర్ రాజకీయాలపై దృష్టిపెట్టారని మండిపడ్డారు. సీఎంకు ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలపై లేదని ధ్వజమెత్తారు.

### ప్రజల ప్రాణాలు పూచిక పుల్లలతో సమానమా.?

కేసీఆర్, కేటీఆర్‌కు ప్రజల ప్రాణాలంటే పూచిక పుల్లతో సమానమని రేవంత్ రెడ్డి విమర్శించారు. వరద బాధితుల ఆర్తనాదాలు వారికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రం వరదలతో అతలాకుతలం అవుతున్న తండ్రీకొడుకులు రాష్ట్రాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. వాతావరణ శాఖ తుఫాన్ ముందస్తు హెచ్చరికలు చెబుతూ ఉన్నా పట్టించుకోలేదని, ఫలితంగా తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వరదలు తగ్గుముఖం పట్టినా తండ్రీ కొడుకులు సమీక్షలు చేయకుండా రాజకీయాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రజలు వరదలతో అల్లాడుతుంటే మంత్రి కేటీఆర్ పార్టీల్లో మునిగిపోయారని విమర్శించారు.

### సీఎం ఎందుకు వెళ్లలేదు

వరద సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. వాతావరణ శాఖ సూచనలను పట్టించుకుని ఉంటే ఇంత నష్టం జరిగేది కాదన్నారు. వర్షాలు, వరదల్లో 30 మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలను పరామర్శించడానికి సీఎం ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. వరదలతో అతాలాకుతలమైన రాష్ట్రానికి కేంద్రం తాత్కాలిక వరద సాయం కింద రాష్ట్రానికి రూ.1,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరద సాయం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డిపై ఉందన్నారు. వరదల్లో నష్టపోయిన వారికి.. ప్రభుత్వం తాత్కాలిక పరిహారంగా రూ.15,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించాలని అన్నారు. ఇసుక మేటలతో నిండిన వ్యవసాయ భూములకు తయారు చేయించుకోవడానికి రూ.20,000 ఇవ్వాలన్నారు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందనన్నారు.

### కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపు

వరద సహాయక చర్యల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఫ్లడ్ రిలీఫ్ కమిటీ వేశామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మండల, జిల్లా స్థాయి నాయకులను అప్రమత్తం చేశామని పేర్కొంది. బాధితులకు ఆహార ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది. ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపింది. ఇందుకోసం నెంబర్లు 040-24602383, 040 - 24601254 లకు ఫోన్‌చేయాలని వెల్లడించింది.

# వరదలు, వర్షాభావ పరిస్థితులపై సీఎస్ సమీక్ష

### పశువులపై ప్రత్యేక శ్రద్ధ

పశువులకు పశుగ్రాసం సరఫరా చేయడంపై జవహర్ రెడ్డి సమీక్షించారు. మత్స్య, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖలకు సంబంధించి చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ రాష్ట్రంలో ఖరీఫ్ లో మొత్తం 34.39 లక్షల హెక్టార్ల సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటివరకు 9.22 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు వేశారని తెలిపారు. గత ఏడాది ఈ సమయానికి 14.2 లక్షల హెక్టార్లలో పంటలు వేశారని చెప్పారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సాధారణం కంటే 20 నుండి 50 శాతం అధిక వర్షపాతం నమోదు అయిందని వివరించారు. కృష్ణా జిల్లాలో 60 శాతం పైగా అధిక వర్షపాతం నమోదైందని చెప్పారు. కాగా అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో మైనస్ 20 నుండి 59 మిల్లీ మీటర్ల తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే 20 మీమీ.లు అధిక వర్షపాతం నమోదైందని అన్నారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు వీలుగా సుమారు 10 వేల క్వింటాళ్ల మినుము, పెసర, కంది, ఉలవ, జొన్న, పొద్దు తిరుగుడు, వేరు శెనగ తదితర విత్తనాలను ఏపి సీడ్స్ వద్ద సిద్ధంగా ఉంచామని చెప్పారు. అలాగే అధిక వర్షాలతో వరినారు మడులు దెబ్బతిన్న రైతులకు స్వల్ప కాలంలో పంట దిగుబడినిచ్చే ఎంటియు 1121,1153,బిపిటి 5204, ఎన్ ఎల్ ఆర్ 34449, ఎంటియు 1010 రకం వరి విత్తనాలను సుమారు 30 వేల క్వింటాళ్లను సిద్ధం చేసినట్టు స్పెషల్ సీఎస్ గోపాల కృష్ణ ద్వివేది తెలిపారు.

### జిల్లాల వారీగా నివేదికలు

వరదలు, అధిక వర్షపాతంతో పాటుగా వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల నుండి పూర్తి నివేదికలను అందించాలని అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సూచించారు. జిల్లాల వారీగా నమోదయిన వర్షపాతంతో పాటుగా అతి తక్కువ నమోదు అయిన జిల్లాలో కూడా పరిస్థితులను అంచనా వేసి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను పూర్తిగా ఆదుకునేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లాల వారీగా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు.

# కేసీఆర్ పథకాలపై కేజ్రీవాల్ ప్రశంసల జలు

సర్కారు అమలు చేస్తోన్న పథకాలను కొనియాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని కేజ్రీవాల్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రికార్డు టైంలో కాళేశ్వరంతో పాటు అనేక ప్రాజెక్టులు పూర్తి చేశారని వాటి ద్వారా రాష్ట్రంలోని ప్రతీ ఎకరానికి నీళ్లు అందిస్తున్నారని వివరించారు. ఫలితంగా దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని కొనియాడారు.కొన్ని రోజుల కింద తెలంగాణ వచ్చానని తెలిపిన కేజ్రీవాల్ ఇక్కడ కంటి వెలుగు అనే కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నట్టు వివరించారు. తెలంగాలో నాలుగు కోట్ల మంది ఉంటే ప్రతీ ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించే అద్భుతమైన కార్యక్రమం కంటివెలుగని తెలిపారు. కంటి వెలుగు ద్వారా అవసరమైన ప్రతీ ఒక్కరికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయడమే కాకుండా.. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయించారన్నారు. మందులు కూడా ఉచితంగానే ఇచ్చారని తెలిపారు. అయితే.. ఇంత పెద్ద కార్యక్రమాన్ని చాలా తక్కువ ఖర్చుతోనే చేపట్టారని కేజ్రీవాల్ వివరించారు."కేసీఆర్ అమలు చేస్తోన్న పథకాలు మనమేందుకు అమలు చేయకూడదు. మనం ఒకరి నుంచి మరొకరం ఎందుకు నేర్చుకోలేకపోతున్నామని ఆ రోజు నుంచి ఆలోచిస్తున్నాను. దేశంలో ఎంతో మంది ఇలాంటి మంచి పనులు చేస్తున్నారు. ఒకరి దగ్గర ఉన్న మంచిని మనం ఎందుకు స్వీకరించలేక పోతున్నాం. మనం ఎప్పుడూ ఒకరిని ఎలా పడేయాలా అని ఆలోచనలు చేస్తున్నాం. నిత్యం గొడవలు, విద్వేషాలతో సమయాన్ని వృథా చేస్తున్నాం. తెలంగాణలో ప్రభుత్వమే ఎంతో మంచి కార్యక్రమాలను చేపట్టింది. అలాంటి ప్రభుత్వాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వమే అలాంటి పనులకు అడ్డుగా నిలుస్తోంది." అంటూ కేజ్రీవాల్ ఆరోపించారు.

# వరదలపై కేసీఆర్ సమీక్ష

సీఎం కేసీఆర్ సమీక్ష జరిపారు. వరుసగా మూడోరోజు మంత్రులు, అధికారులతో సీఎం కేసీఆర్ ఫోన్లో మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ఆదేశాలతో మంత్రులు, అధికారులు సహాయక చర్యలలో పాల్గొంటున్నారు.అంటు వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 56 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోందని అధికారులు సీఎంకు తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ఇంకా చేపట్టాల్సిన చర్యలపై కేసీఆర్ వారికి ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో సహాయక చర్యలలో పాల్గొనాలని మంత్రులు, ప్రజా ప్రతినిధులకు కేసీఆర్ ఆదేశాలిచ్చారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం గోదావరి పరిస్థితి, అప్రమత్తతపై ఇంజినీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగా ఉండాలని, ముంపును తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఔట్ ఫ్లో పెరిగినట్లయితే, దిగువకు నీటిని అధికమొత్తంలో విడుల చేస్తే లోతట్టు ప్రాంతాల ప్రజలను సాధ్యమైనంత ముందుగా అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు.ఎగువ గోదావరి ప్రాంతంలో వరద ఉధృతి కొనసాగుతుండటంతో భద్రాచంలో పరిస్థితిపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కేసీఆర్ ఫోన్లో మాట్లాడారు. భద్రాచలం ప్రాంతంలో ఏరియల్ సర్వే చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరిస్థితిని కేసీఆర్ కు వివరించారు. ముంపు ప్రాంతాల నుంచి ఇప్పటి వరకు 12వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి, ఆహారం, వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో జరిగిన నష్టాన్ని అంచనావేస్తూ, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి సత్యవతి రాథోడ్ ను సీఎం కేసీఆర్ ఫోన్లో ఆదేశించారు. మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు, ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి సత్యవతి రాథోడ్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లాలోని పస్రా నుంచి ఏటూరు నాగారం వైపు వెళ్లే గుండ్ల వాగు రోడ్డు పునరుద్ధరణ పనులను ఆదివారం నాడు ఆమె పరిశీలించారు.

# ఎన్నాళ్లో వేచిన ఉదయం

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనానికి సంబంధించిన అంశం లోక్ సభలో చర్చకు రాగా.. రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ వివరణ ఇచ్చారు. రక్షణ శాఖ పరిధిలో ఉన్న కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియ వేగవంతమైందని విలీనం ఇక లాంఛనమేనని ప్రకటించారు. దీంతో ఏళ్లుగా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్న మంత్రి కేటీఆర్ పోరాటానికి ఫలితం లభించినట్టయింది. కాగా విలీనానికి సంబంధించి త్వరలోనే అధికారిక ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో.. ఆయా ప్రాంతాల్లో ఇన్ని రోజులుగా అభివృద్ధికి ఉన్న అడ్డంకులు తొలిగిపోనున్నాయి. కేంద్రం చేసిన ఈ ప్రకటనపై ఆ ప్రాంత ప్రజలతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కంటోన్మెంట్‌ల విలీనం కసరత్తు ఎంతదాగా వచ్చిందని లోక్ సభలో ఎంపీ మంగల్ సురేశ్ అంగడీ అడిగిన ప్రశ్నకు మంత్రి అజయ్ భట్ సమాధానమిచ్చారు. ఇప్పటికే ఆయా రాష్ట్ర సర్కారుల నిర్ణయాలను స్వీకరించామన్న మంత్రి.. కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులు, పెన్షనర్ల విషయంలో ఇంకా కొన్ని చర్చలు జరుగుతున్నాయని వివరించారు. విలీనానికి తెలంగాణ, జార?ండ్ ప్రభుత్వాలు ఇప్పటికే అంగీకరించాయన్నారు. వీటికి అనుకూలంగా కొంత కసరత్తు జరుగుతోందని త్వరలోనే సమీప మున్సిపాలిటీల్లో కంటోన్మెంట్ ప్రాంతాలను విలీనం చేస్తామని లోక్ సభలో వెల్లడించారు.

ఇప్పటివరకు రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని మంత్రి కేటీఆర్ చాలా రోజులుగా కేంద్రానికి విన్నవించుకుంటూ వస్తున్నారు. ఈ మేరకు కేంద్రానికి లేఖలు రాయటమే కాకుండా వ్యక్తిగతంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కూడా కలిసి విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ వల్ల ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థానికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పలు సార్లు విన్నవించారు. దశాబ్దాల నుంచి తలెత్తుతోన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే విలీనమే మార్గమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాగా ఇలాంటి విజ్ఞప్తులే ఇతర రాష్ట్రాల నుంచి కూడా రావటంతో కేంద్రం ఆ దిశగా ఆలోచనలు చేసింది. కాగా ఇప్పుడు కంటోన్మెంట్‌లోని సివిల్ ఏరియాను జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.

# తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ యూత్ అధ్యక్షులుగా రూబిన్ గౌడ్ నియమికం



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** జాతీయ బీసీ దళ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ యూత్ అధ్యక్షులుగా రూబిన్ గౌడ్ నియమించారు. జాతీయ బీసీ సెల్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంలో రూబిన్ గౌడ్ జాతీయ బీసీల అధ్యక్షులు దుంద్ర కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.బీసీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని రూబిన్ గౌడ్ అన్నారు.

# విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హైస్కూల్లో కలర్స్ డే వేడుకలు

- విద్యార్థుల్లో ఉరకలెత్తిన ఉత్సాహం
- కాన్సెప్ట్ బేస్డ్ విధానంతో బాలల్లో మెరుగైన ఫలితాలు




**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)**హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లోని విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ లో కిండర్ గార్డెన్స్, విద్యార్థులు, తరగతుల వారిగా కలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కొరకు పాఠశాలలో తరగతి గదులను వివిధ రకాల కలర్ చేత అలంకరించడం జరిగింది. రెయిన్ బో కలర్స్ అయినటువంటి తెలుపు, ఎరుపు, కాషాయం, పసుపు, ఆకుపచ్చ, నీలం, పింక్, బ్లూ , తదితర కలర్స్ గల వివిధ రకాల వస్తువులను మరియు పూలు, పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులను ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వేములకొండ సోమశేఖర్ మాట్లాడుతూ కలర్స్ డే అనేది విద్యార్థి ఐ క్యూ స్థాయిని పెంచుతుందన్నారు. భౌతికంగా ఒక దానిని మనసులో చిరస్థాయిగా ముద్ర వేయడమే కలర్స్ డే కార్యక్రమం ప్రత్యేకత అన్నారు . ఇలాంటి ఎల్లో , గ్రీన్, రెడ్ , వైట్, ఆరెంజ్ , బ్లూ , కాన్సెప్ట్ బేస్డ్ క్లియరెన్స్ కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వేములకొండ రేణుక సోమశేఖర్, డైరెక్టర్ విజ్ఞాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వారిలో దాగినటువంటి విజ్ఞానాన్ని, ఐ క్యూ లేవల్ని, వారి యొక్క టాలెంట్ ని బయటికి తీసుకురావడమే మా ఉపాధ్యాయుల యొక్క ప్రథమ కర్తవ్యం గా భావిస్తామన్నారు. ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ యొక్క కార్యక్రమంలో కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో డ్యాన్సులతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంబికా, విజయ, అంజలి, మమత, నాగలక్ష్మి, ఉమాదేవి , శ్రీలత, దీప దమయంతి, అరుణాదేవి, మానస, స్వాతి, శ్రావణి, చందన, నవనీత, శ్రీనివాసరావు, హరికృష్ణ ,వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు, ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసభరితంగా తల్లిదండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## భోళాశంకర్
# అతిపెద్ద కటౌట్

తెలుగు అగ్ర నటీనటుల సినిమాలు విడుదలవుతున్నాయి అంటే అభిమానులకు పండగే. అభిమానులు రేపు విడుదల అనగా ముందురోజీ పూల దండలు, పువ్వులు, కాయితాలు ఇలా ఒకటేమిటి ఆ నటుడి సినిమా విడులవుతున్న సినిమా థియేటర్ ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతారు. అలాగే కట్ అవుట్ లు కూడా ఒకదానికి మించి ఇంకొకటి పెడుతూ వుంటారు. మాది చాలా ఎత్తయినది అంటే, మాది ఇంకా ఎక్కువ అడుగులు వున్నది అని చెపుతూ వుంటారు. ఇలా తెలుగు అగ్రనటుల కట్ అవుట్లు కూడా ఇప్పుడు రికార్డుల మోత మోగుతోంది. మెగా స్టార్ చిరంజీవి నటించిన 'భోళా శంకర్' సినిమా ఆగష్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడులవుతోంది. దీనికి మెహెర్ రమేష్ దర్శకుడు కాగా, అనిల్ సుంకర ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమా లోంచి చిరంజీవి కట్ అవుట్ ఒకటి సూర్యాపేట దగ్గర ఈ చిత్ర నిర్వాహకులు పెట్టారు. ఇది ఇప్పుడు పరిశ్రమలో అతి పెద్ద కట్ అవుట్ గా చెప్తున్నారు. ఈ కట్ అవుట్ ఇప్పుడు సాంఘీక మాధ్యమాల్లో వైరల్ అయింది. చిరంజీవి నటిస్తున్న ఈ సినిమాలో తమన్నా భాటియా కథానాయికగా నటిస్తుండగా, కీర్తి సురేష్ ఇందులో చిరంజీవి చె÷-లలెలుగా నటిస్తోంది. సుశాంత్ ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా అజిత్ నటించిన 'వేదాలమ్' సినిమాకి రీమేక్. అయితే తెలుగు రీమేక్ లో కొన్ని మార్పులు చేసినట్టుగా కనపడుతోంది. మొన్ననే విడుదలైన ఈ సినిమా ట్రైలర్

# హీరోయిన్ పాత్రలే అక్కర్లేదు..

రండో తరగతిలోన కమరా ముందుకు వచ్చింది. ఆరో తరగతికే ఒక షోకు హోస్ట్‌గా మారింది. కన్నడ అందం నిషా రవికృష్ణన్ జీవితం నిండా తళుకు బెళుకులే. తాజాగా, జీ తెలుగు 'అమ్మాయిగారు' పాత్రలో ఒదిగిపోయిన నిష 'జిందగీ'తో పంచుకున్న ముచ్చట్లు.. నేను పుట్టి పెరిగింది బెంగళూరులోనే. నాన్న రవికృష్ణన్ స్టేజ్ యాక్టర్. అమ్మ పేరు ఉష. కర్ణాటక సంగీతం, భరతనాట్యం అంటే తనకు ఇష్టం. చిన్నప్పటినుంచే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనమని ప్రోత్సహించేది. రెండో తరగతిలో ఉండగానే.. సంగీత నాట్యాలలో నా సాధన మొదలైంది. క్రమంగా నాటకాలపై ఆసక్తి పెరిగింది. ఆరో తరగతిలో ఉండగానే 'చింటు టీవీ' అనే చానెల్లో ఓ కార్యక్రమానికి హోస్ట్‌గా చేశాను. చదువు, కెరీర్ బ్యాలెన్స్ చేసుకుంటూ డిగ్రీ పూర్తి చేశాను. పదో తరగతిలో 'సర్వమంగళ మాంగల్యే' అనే కన్నడ సీరియల్‌లో మొదటి అవకాశం వచ్చింది. 'గట్టిమేళ'తో నాకంటూ గుర్తింపు తెచ్చుకున్నా. అప్పుడే జీ తెలుగు నుంచి పిలుపు వచ్చింది. ఇంతకు ముందు ఎప్పుడూ హైదరాబాద్ రాలేదు. తెలుగు భాష కూడా తెలియదు. అయితేనేం, వచ్చిన కొన్ని రోజులకే ఈ వాతావరణంలో ఇమిడిపోయాను. తెలుగులో నేను నటించిన మొదటి సీరియల్ 'ముత్యమంత ముద్దు'. సిరియల టిమ చాలా సపోర్ట చసింది. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడుతున్నా. తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని మాటల్లో చెప్పలేను. ఎక్కడికి వెళ్లినా 'అమ్మాయి గారు', 'అపురూప' అంటూ సీరియల్ పేరు, పాత్రపేరు పెట్టి పిలుస్తారు.



## సీతారామం బ్యూటీకి బంపరాఫర్..
### మరో పెద్ద సినిమాలో ఛాన్స్ కొట్టేసిన మృణాల్ ఠాకూర్!

'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ తెలుగులో భారీ అవకాశాలతో దూసుకుపోతున్నది. విజయ్ దేవరకొండ, నాని తాజా చిత్రాల్లో నాయికగా ఎంపికైంది. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ అమ్మడు మరో పెద్ద సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. రవితేజ కథానాయకుడిగా గోపీంచద్ మలినేని దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే.వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న నాలుగో చిత్రమిది కావడం విశేషం. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనుంది. ఈ సినిమాలో పూజాహెగ్డేను కథానాయికగా ఎంచుకున్నారని వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం నాయికగా మృణాల్ ఠాకూర్ పేరును పరిశీలిస్తున్నట్లుగా తెలిసింది. అయితే ఈ విషయంలో చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉందని అంటున్నారు. పవర్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు.



## ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి మ్యూజికల్ అప్‌డేట్..!



వారం కిందట రిలీజైన నితిన్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ ఫస్ట్ లుక్ పోస్టర్ విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకుంది. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా డిసెంబర్ చివరి వారంలో సందడి చేయనుంది. నితిన్ ఈ సినిమాలో జూనియర్ ఆర్టిస్టుగా చేయబోతున్నట్లు వచ్చిన రూమర్‌లు నిజమేనని ఫస్ట్‌లుక్‌తో క్లారిటీ వచ్చేసింది. కెమెరాలో పడాలనే నితిన్ తాపత్రయం మాములుగా ఎంటర్‌టైన్ చేయదని ఇన్‌సైడ్ టాక్. అంతేకాకుండా షూటింగ్ బ్యాక్ గ్రౌండ్‌లో కనిపించే జూనియర్ ఆర్టిస్ట్‌ల బాధను ఈ సినిమాలో ఫన్నీ యాంగిల్‌లో చూపించనున్నారట. అటు నితిన్‌కు ఇటు వక్కంత వంశీకు ఈ సినిమా మంచి కంబ్యాక్ అవుతుందని టాలీవుడ్ టాక్. విడుదలకింకా 5నెలలకు పైగా టైమున్నా ఈ సినిమాకు ఇప్పటి నుంచే మంచి హైప్‌ను క్రియేట్ చేసేందుకు మేకర్స్ అప్‌డేట్‌లను ప్రకటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. డేంజర్ పిల్లా అంటూ సాగే పెప్పీ నెంబర్‌ను ఆగస్టు 2న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. హారీస్ జైరాజ్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చుతున్నాడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నాడు.ఇక నితిన్ హిట్టు చూసి చాలా కాలమే అయింది. అప్పుడెప్పుడో మూడేళ్ల కిందట భీష్మతో బంపర్ హిట్ అందుకున్న నితిన్ మళ్లీ ఇప్పటివరకు హిట్టు వాసనే చూడలేదు. ఎంతో కష్టపడి చేసిన మాచర్ల సైతం తొలిరోజే డిజాస్టర్ టాక్ తెచ్చుకుని వారంలోపే బిస్తరు కట్టేసింది.

## మాస్ కథతో స్లమ్ డాగ్
# హస్బండ్ మూవీ




సీనియర్ నటుడు బ్రహ్మాజీ కుమారుడు సంజయ్ రావ్ 'పిట్టకథ' సినిమాతో మూడు సంవత్సరాల క్రితం పరిశ్రమలోకి అడుగు పెట్టాడు, ఇపుడు మళ్ళీ అతను లీడ్ యాక్టర్ గా నటించిన 'స్లమ్ డాగ్ హజ్బెండ్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పూరి జగన్నాథ్ దగ్గర పని చేసిన డాక్టర్ ఏఆర్ శ్రీధర్ ఈ సినిమాతో దర్శకుడిగా ఆరంగేట్రం చేస్తుండగా, బాలనటిగా కొన్ని సినిమాలు చేసి, ఆ తర్వాత కొన్ని సీరియల్స్ లో కూడా నటించిన ప్రణవి మానుకొండ ఈ సినిమాతో కథానాయికగా అడుగు పెడుతోంది. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి ఈ సినిమాకి నిర్మాతలు, కాగా ఈ సినిమా కథా నేపథ్యం కథానాయకుడికి కుక్కతో పెళ్లి జరగటం, ఆ పెళ్లి తరువాత ఏమి జరిగింది అనే విషయం మీద ఉంటుంది అని ముందుగానే చెప్పారు. లచ్చి లేదా లక్ష్మణ్ (సంజయ్ రావ్) పార్సీగుట్టలో రోడ్ మీద కళ్లద్దాలు అమ్ముకునే ఒక కుర్రాడు. అదే పేటలో వున్న మౌనిక (ప్రణవి మానుకొండ)తో ప్రేమలో ఉంటూ, ఎప్పుడూ ఫోనులో ఆమెతో రొమాంటిక్ గా మాట్లాడుకుంటూ ఉంటాడు. ఆలా మాట్లాడుతున్నప్పుడు ఇంట్లో తల్లి తిడుతూ ఉంటుంది, బయట పోలీసులు తిడతారు, ఇక లాభం లేదనుకుని మౌనికని పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. రెండు కుటుంబాలు అంగీకరించి నిశ్చితార్థం జరిగే రోజు ముహూర్తం పెట్టడానికి పుట్టిన తేదీ అడిగితే, ఇద్దరివీ తెలీదు అంటారు. ఇక ఆ పూజారి పుట్టిన తేదిలు తెలియవు, జాతకాలు చూడటం అవదు కాబట్టి దోషం పోవటానికి ముందుగా అబ్బాయికి ఒక కుక్కతో పెళ్లి జరిపించండి అంటే, లచ్చిగాడికి బేబీ అనే కుక్కతో ధూమ్ ధామ్ గా పెళ్లి జరుగుతుంది. వారం తరువాత లచ్చిగాడు, మౌనికల పెళ్లి జరుగుతూ ఉంటుంది, తాళి కట్టే సమయానికి పోలీస్ లు వచ్చి లచ్చిగాడిని అరెస్టు చేస్తారు. ఎందుకు అంటే కుక్కకి విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకున్నందుకు అని చెప్తారు. ఇంతకీ కుక్కని వివాహం చేసుకోవటం నేరమా? కంప్లైంట్ ఇచ్చింది ఎవరు? లచ్చికి మౌనికకి వివాహం జరిగిందా? కోర్ట్ ఏమి చెప్పింది? చివరికి ఏమైంది అన్నదే 'స్లమ్ డాగ్ హజ్బెండ్' సినిమా కథ.పార్సీగుట్టలో జరిగిన కథ, దానికి వారాసిగూడ, చిలకల గూడా లాంటి చాలా బస్తీల పేర్లు కూడా జతచెయ్యడంతో ఇది ఒక బస్తీలో కథ అని అర్థం అయిపోతుంది. ఇందులో పాటలు కూడా చాలా మాసీ గా వుండి అవి కేవలం ముందు బెంచిలో కూర్చున్న వాళ్ళు గెంతుతారు అని కూడా తెలిసిపోతుంది. అందుకే దర్శకుడు శ్రీధర్ కేవలం ఈ సినిమాని మాస్ ప్రేక్షకులకు అలరించడానికి మాత్రమే తీసినట్టుగా కనపడింది. ఈ సినిమాలో మాటలు, సన్నివేశాలు, పాటలు, డాన్సులు అన్నీ కూడా మాస్ ప్రేక్షకులని అలరించడానికి ఉపయోగపడతాయి. కుక్కతో పెళ్లి అవటం, ఆ తరువాత ఆ కుక్కకి విడాకులు ఇచ్చాక వేరే పెళ్లి చేసుకోవాలి అని చెప్పడం ఇవన్నీ కొంచెం సరదాగానే తీశారు. ఈ విడాకుల కేసు కోర్ట్ కు వెళ్ళటం అక్కడ బ్రహ్మాజీ, సప్తగిరి ల మధ్య వాదనలు, ఫిష్ వెంకట్ జడ్జి గా మాట్లాడటం ఎంటర్ టైన్ మెంట్ సన్నివేశాలు వున్నా, అవి మరీ ఎక్కువవడంతో అందులో కొన్ని సాగదీయడంతో బోర్ కొట్టించాయి. అయితే ఇక్కడ కుక్కతో పెళ్లి అనే నేపథ్యం మాత్రం చాలా ఆసక్తికరంగా ఉంటుంది.

ఈ కాన్సెప్ట్ ని పట్టుకొని ఇంకా కొంచెం ఫన్, కామెడీ బాగా జనరేట్ చేయొచ్చు కానీ, దర్శకుడు అక్కడక్కడా మాత్రమే కొన్ని సన్నివేశాలు అలరించేట్టు చేసాడు. కాసర్ల శ్యామ్, సురేష్ గంగుల ఇప్పటి మాస్ కు అనుగుణంగా పాటలు రాశారు. సంజయ్ రావ్ కథానాయకుడిగా బాగా చేసాడు. అతను ఇంతకు ముందు 'పిట్టకథ' సినిమా చేసాడు, ఆ సినిమాకన్నా మెరుగ్గా ఇందులో కనిపించాడు, అలాగే ÷-లకైమాక్స్ సన్నివేశంలో ముఖ్యంగా కోర్టులో భావోద్వేగ సన్నివేశంలో తన హావభావాలని బాగా చూపించాడు, పలికించాడు కూడా. కథానాయకురాలు ప్రణవి మానుకొండ కళ్ళతోనే హావభావాలు పలికించగల నటిగా ప్రూవ్ చేసుకున్నారు.

## మిస్ శెట్టి మిస్టర్
# పొలిశెట్టి మళ్లీ పోస్ట్ పోన్..!




నవీన్ పొలిశెట్టిని స్క్రీన్‌పై చూసి రెండేళ్లయ్యింది. జాతిరత్నాలు వంటి అరి వీర భయంకర హిట్ తర్వాత నవీన్ మరో సినిమా చేయలేదు. ఈ మధ్య కాలంలో పెద్ద హీరోలే రెండేళ్లు స్క్రీన్‌పై కనబడక పోతే వాళ్ల సినిమాలు వస్తున్న సంగతే మర్చిపోతుంటారు. అలాంటిది అప్ కమింగ్ హీరో నవీన్ లాంటి వారు ఏటా ఓ సినిమాలో కనిపిస్తేనే వాళ్ళ సినిమాలు అంతో ఇంతో క్రేజ్ ఉంటుంది. నవీన్ దురదృష్టం ఎలా ఉందంటే.. జాతి రత్నాలు టైమ్‌లోనే రెండు సినిమాలను పట్టాలెక్కించాడు. అవి రెండూ ఇప్పటివరకు పూర్తి కాలేకపోవడం గమనార్హం. ముఖ్యంగా యూవీ వంటి పెద్ద బ్యానర్‌లో చేస్తున్న మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా పరిస్థితి ఇంక మరీ దారుణం.ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ అయిపోయింది. కానీ పలు కారణాల వల్ల విడుదలకు ఆలస్యమవుతూ వచ్చింది. ఈ సినిమా పరిస్థితి ఎలా ఉందంటే.. సినిమాలను పిచ్చ పిచ్చగా చూసేవాళ్లు సైతం ఇలాంటి ఓ సినిమా ఉందన్న విషయమే టీజర్ వచ్చేంత వరకు మర్చిపోయారు. టీజర్ సైతం ఆహా ఓహో అనే రేంజ్‌లో కూడా లేదు. ఇక ఇన్నీ అడ్డంకుల మధ్య మరోసారి ఈ సినిమాను పోస్ట్ పోన్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ముందుగా ఈ సినిమాను ఆగస్టు 4న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించగా.. మరోసారి వాయిదా వేస్తున్నట్లు ఓ నోట్‌ను పోస్ట్ చేశారు.మహేష్‌బాబు పి దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అనుష్క మీరోయిన్‌గా నటిస్తుంది. నవీన్ స్టాండప్ కమెడియన్ పాత్రలో కనిపించగా.. అనుష్క చెఫ్‌గా కనిపించనుంది.

# బీజేపీలోకి జయసుధ



**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో జయసుధ భేటీ**
**- పార్టీలో చేరే విషయమై చర్చించినట్టు సమాచారం**
**- సికింద్రాబాద్ టికెట్ ఆశిస్తున్నట్టు సమాచారం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో చేరికల పర్వం జోరందుకుంది. ఏ పార్టీకాపార్టీ ఆపరేషన్ ఆకర్ష్ అస్త్రాన్ని గట్టిగానే ఉపయోగిస్తున్నాయి. అందులో ప్రత్యేకంగా ఈసారి ఎలాగైనా తెలంగాణలో అధికారం సాధించి దక్షిణ భారతదేశంలో పాగా వేయాలని ఉవ్విళ్లూరుతున్న బీజేపీ ఆ దిశగా కసరత్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెట్టింది. ఇందులో భాగంగా బీజేపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డితో పాటు మెదక్, రంగారెడ్డి డీసీసీబీ మాజీ ఛైర్మన్లు జైపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి కాషాయ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమయ్యారు. మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, సంజీవ రావు కూడా బీజేపీలో చేరనున్నారు. కాగా ఇప్పుడు తాజాగా సీనియర్ హీరోయిన్, కాంగ్రెస్ నేత, సికింద్రాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీ గూటికి చేరుతున్నారన్న వార్తలు వస్తున్నాయి. వాటికి బలం చేకూర్చేలా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని జయసుధ కలిశారు.

కిషన్ రెడ్డిని జయసుధ కలవడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆమె బీజేపీలో చేరబోతున్నారనే ప్రచారానికి బలం చేకూరినట్టయింది. అయితే 2009లో కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన జయసుధ తర్వాత ఎన్నికల్లో ఓడిపోవటంతో రాజకీయంగా సైలెంట్ అయ్యారు. అయితే 2009 నుంచి 14 వరకు కాంగ్రెస్‌లో కొనసాగగా 2016 నుంచి 19 వరకు టీడీపీతో నడిచారు. అనంతరం 2019 నుంచి 2022 వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. అనంతరం ఆమె బీజేపీలో చేరుతున్నారనే ప్రచారం జరిగింది.

కానీ అందుకు సంబంధించి ఎలాంటి డెవలప్మెంట్ కనిపించలేదు. కట్ చేస్తే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మళ్లీ జయసుధ పేరు తెరపైకి వచ్చింది. బీజేపీలో చేరే విషయమై కిషన్ రెడ్డిని కలిచి చర్చించినట్టు తెలుస్తోంది. ఆమె బీజేపీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. అయితే తనకు బీజేపీ హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ కావాలన్న షరతు పెట్టినట్లు తెలుస్తోంది. ఈసారి సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేగా మంచి పేరుతో పాటు చాలామంది ప్రజలు ఆమెను ఇష్టపడతారు. గతంలో ఆమె చేసిన అభివృద్ధి ఇప్పటివరకు ఎవరు చేయలేదన్న ప్రచారం ఉంది. ఈ మేరకు అధిష్ఠానం నుంచి ఓ స్పష్టమైన హామీ ఇస్తే ఇక ఆమె చేరిక లాంఛనమే అంటూ ప్రచారం సాగుతోంది. మరి అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## ముహర్రం త్యాగాలకు ప్రతీక

**- రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్**



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) త్యాగాలకు ప్రతీక అయిన ముహర్రం సంతాప దినాల సందర్భంగా శనివారం రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ మౌలాలి గుట్టను సందర్శించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ముహర్రం జరుపుకుంటున్న ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, ముహర్రం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు చేయడంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుతంగా ముహర్రం జరుపుకోవాలని సూచించారు.

## సీఎం కేసీఆర్ ను ఆహ్వానించిన బ్రహ్మానందం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో జరుగనున్న తన కుమారుని వివాహానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానిస్తూ శనివారం ప్రగతిభవన్ లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ని కుటుంబ సమేతంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రముఖ సినీ నటుడు బ్రహ్మానందం. ఈ సందర్భంగా బ్రహ్మానందం దంపతులకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిపక్షాలే టార్గెట్‌గా కేసీఆర్ వ్యూహాలు

- ప్రజలు నానా ఇబ్బందులకు గురవుచున్నను కనిపిస్త లేదా.?
- కేంద్ర సహాయక బృందాలు వచ్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుంది
- వరదలపై ప్రకటనలు తప్ప క్షేత్రస్థాయిలో సహాయక చర్యలేవి
- ప్రజా ప్రతినిధులకు వరదలపై భాద్యత లేదా.?
- ప్రతిపక్షాల దాడిని తట్టుకునేందుకే కొత్త వ్యూహం
- పంట నష్టపోయిన వారికి భారీ ఆర్థిక సాయమని లీకులు
- వరద భాధితులను ఆదుకోకుండా రాజకీయాలు చేస్తున్నారనే విమర్శలకు ముందే ఈ తరహా లీకులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర సీఎం కేసీఆర్ పనిచేసే విధానం బిన్నంగా ఉంటుంది. ఏ విషయంలోను ఆయన కంగారు పడరు. విపక్షాలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్న పట్టించుకోరు. ఇక మీడియా సమావేశాల్లోను లోను కేసీఆర్ కు అనేక ప్రశ్నలు ఎదురైనా, ప్రశ్నలు అడిగిన వారిపై ఎదురుదాడి చేస్తు అసలు విషయాన్ని దాట వేసే నేర్పరి తనం ఆయన సొంతం. దీంతో అసలు కేసీఆర్ వైకిరేంటనేది విపక్షాలతో పాటు సొంత పార్టీ నేతలకు అర్థం కానీ పరిస్థితి. మొదటి నుంచి కేసీఆర్ వ్యవహార శైలి ఇదే విధంగా ఉంటుంది. ప్రస్తుతం ఎగువ రాష్టాలతో పాటు తెలంగాణలో కురిసిన వర్షాల ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలు జలమయం అయ్యాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరద నష్టం తీవ్రంగా ఉంది. ఇక్కడి ప్రజలు వారం నుండి అనేక రకాల ఇబ్బందులు పడుతున్నా, కేసీఆర్ మాత్రం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోనట్టుగా వ్యవహరిస్తుండడంపై రాష్ట్రవ్యాప్తంగా అనేక విమర్శలు వస్తున్నాయి. వరద సహాయం విషయంలో అధికారులతో సమీక్షలు చేస్తున్నారని మీడియాకు ప్రకటనలు ఇస్తున్నారు తప్ప, క్షేత్రస్థాయిలో పెద్దగా సహాయక చర్యలు జరుగుతున్నట్లుగా పరిస్థితి కనిపించడం లేదని ప్రతిపక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు. అసలు వరద హెచ్చరికలు ఉన్నా, తెలంగాణ ప్రభుత్వం ముందుగా అప్రమత్తం కాకపోవడం, ప్రజలను అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేయకపోవడం వంటి వాటితోనే భారీ ఆస్తి , ప్రాణ నష్టం సంభవించిందనే విమర్శలు వస్తున్నాయి. కేంద్ర సహాయక బృందాలు ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ హెలికాప్టర్లు సహాయక చర్యలో పాల్గోని కొంతమందిని కాపాడాయి. కానీ రాష్ట్ర యంత్రాంగం ఈ విషయంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. గతంలో హైదరాబాదులో భారీ వర్షం కురిసినప్పుడు కేటీఆర్ పర్యటించి సహక చర్యలు చేపట్టారు. కానీ కడెం ప్రాజెక్టు గురించి తనకు తెలియదని తన శాఖ గురించి మాత్రమే అడగాలని ఆయన చెప్పుకొచ్చారు. వరంగల్ జిల్లాలో వరద బీభత్సంతో అతలాకుతలమైనా, కేసీఆర్ కాని, కేటీఆర్ కాని అక్కడికి వెళ్లి బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. దీంతో కేసీఆర్ పై ప్రతిపక్షాల అనేక విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపద్యంలో విపక్షాల దాడి తీవ్రమవుతున్న నేపథ్యంలో దీని నుంచి బయట పడేందుకు కేసీఆర్ సరికొత్త వ్యూహానికి తెర తీశారు. వరదలను ఎదుర్కొనేందుకు సహాయ చర్యలపై సమీక్ష చేపట్టేందుకు క్యాబినెట్ భేటీ నిర్వహిస్తున్నామని, భారీగా ఆర్థిక సహాయం అందిస్తామని లీకులు ఇచ్చారు. మూడో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. ఈ సమయంలో బాధితులను ఆదుకోకుండా రాజకీయాలు చేస్తున్నారన్న విమర్శలు రాకుండా ముందుగానే కేసీఆర్ ఈ తరహా లీకులు ఇస్తున్నారనే అనుమానాలు మొదలైన్నాయి.

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీవిజీ నాయుడు



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం చెందిన జీవీ నాయుడు తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జీవిజీ నాయుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని జీవిజీ నాయుడు అన్నారు.

# ఉప్పల్‌లో తన్నుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**- పోలీసులను కూడా కిందపడేసిన కాంగ్రెస్ గుండాలు**
**- కాంగ్రెస్ నాయకుల మధ్య ఫ్లెక్సీ వార్**
**- వీడియో తీస్తున్న రిపోర్టర్ల పై కాంగ్రెస్ గుండాల దాడి**
**- పోలీసుల ఎదుటనే కాంగ్రెస్ కార్యకర్తల దాడులు**
**- గుండాలను కంట్రోల్ చేయడంలో విఫలమైన ఉప్పల్ పోలీసులు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ముసుగులో కొంతమంది గూండాలుగా వ్యవహరించారు. పార్టీ పద్దలను అడ్డం పెట్టుకొని నాయకులు రౌడీయిజం గూండాయిజం చేస్తున్నారు. ఫ్లెక్సీల ఏర్పాటులో కొంత చిల్లర నాయకులు గొడవకు తెరలేపి పోలీసులపై మీడియాపై కూడా దాడులు చేశారు అంటే ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల గూండాయిజం ఎంత తీవ్ర స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఉప్పల్ నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పర్యటన నిమిత్తం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి స్వాగతం పలికేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి ఫ్లెక్సీలను స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయులు చించేసి, రాగిడి లక్ష్మారెడ్డి అనుచరుల పై దాడి చేయడంతో పాటు నరేష్ అనే దళితున్ని దళిత వర్గానికి చెందిన వాన్ని దూషిస్తూ వెంటబడి ఆగ్రహంతో ఊగిపోతూ అతని ఇస్తా రాజ్యాంగ పై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలుఅయ్యాయి. ఇట్టి విషయమై నరేష్ తనపై దాడికి పాల్పడిన వారిపై స్థానిక ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫ్లెక్సీలో గొడవను చిత్రీకరిస్తున్న ఓ జర్నలిస్టుపై కూడా రజిత పరమేశ్వర్ రెడ్డి గుండాలు దాడికి పాల్పడడం జరిగిందన్నారు. తనపై దాడికి పాల్పడ్డ రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయులపై జర్నలిస్టు కూడా ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రజిత పరమేశ్వర్ రెడ్డి వర్గీయుల దాడిలో ఓ పోలీస్ కానిస్టేబుల్ కూడా గాయాలు పాలు చేశారు. పరమేశ్వర్ రెడ్డి పార్టీ ముసుగులో గూండా యోజన చేస్తున్నారని ఆర్ ఎల్ ఆర్ వర్గీయులు ఆరోపించారు. ఈ సంఘటనను చూస్తే నిజమే అనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో గూండాయిజం కి ఆదర్శంగా ఉప్పల్ నియోజకవర్గం నాయకుడు నిలబడడం రేవంత్ రెడ్డి పూర్తి సహకారమే అని సొంత పార్టీ వర్గీయులే ఆరోపిస్తున్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588